కోటగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో..
వీక్షించండి చానల్
NS99 CHANNEL
దగా స్థానంలో నిగా వేసే చానల్

దగా స్థానంలో నిఘా వేసే జాతీయ దిన పత్రిక

నీలగిరి శంఖారావం

సమగ్ర సమాచార దర్శిని

తెలుగు జాతీయ దినపత్రిక

నల్లగొండ | సంపుటి :05 | సంచిక :181 | ఎడిటర్ : కోటగిరి చంద్రశేఖర్ | ఆదివారం 08-11-2026 | పేజీలు : 4 | వెల : రూ. 3/-

సీఎంగా ప్రమాణ స్వీకారం ప్రాక్టీస్ కాదు.. ముందు గెలిచి చూపించు : పొంగులేటి



హైదరాబాద్,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీరుపై రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రతిపక్ష నాయకులు పగటి కలలు కంటున్నారని, అప్పుడే ఒకరు ముఖ్యమంత్రి అయినట్లు, మరికొందరు మంత్రులైనట్లు ఊహించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ ను ఉద్దేశించి పరోక్షంగా మాట్లాడుతూ.. ఓ మాజీ మంత్రి అయితే ఏకంగా తానే ముఖ్యమంత్రి అయినట్లు ప్రమాణ స్వీకారం కూడా ప్రాక్టీస్ చేస్తున్నారని, ముందు వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుస్తారో లేదో చూసుకోవాలని ఘాటు విమర్శలు చేశారు. షాద్‌నగర్ నియోజకవర్గం నందిగామ మండలంలో పలు అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన చేసేందుకు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మాట్లాడారు.

అవినీతి ఆస్తులను కరిగిస్తాం:

తొమ్మిదిన్నరేళ్ల పాలనలో తెలంగాణ ప్రజల సొమ్మును కొల్లగొట్టిన ప్రబుద్ధులు.. వివిధ దేశాలు, రాష్ట్రాల్లో హోటళ్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌ల రూపంలో వేలాది కోట్ల రూపాయల ఆస్తులను కూడబెట్టుకున్నారని మంత్రి పొంగులేటి ఆరోపించారు. మంచుకొండ ఎలాగైతే కరిగిపోతుందో.. అదేవిధంగా వారి అవినీతి ఆస్తులను కరిగించి, తెలంగాణ ప్రజలకు పంచుతామని స్పష్టం చేశారు. ఆ సంపదను పూర్తిగా రాష్ట్ర ప్రయోజనాల కోసమే వినియోగిస్తామని ఆయన తేల్చిచెప్పారు.

రేవంత్ రెడ్డి తమ్ముడు కొండలరెడ్డికి మెమొరీ లాస్..



హైదరాబాద్, రేవంత్ రెడ్డి తమ్ముళ్లకు ఇంత ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చినయ్ బీఆర్ ఎస్ నాయకులు మన్నె క్రిశాంక్ ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి తమ్ముళ్ల ఆస్తుల గురించి అసలు విషయం చెప్తా మీకు.. 2023లో బిజినెస్ స్టాండర్డ్ పేపర్‌లో వచ్చిన జాబితా ఇది.. హెచ్ డీఎఫ్‌సీ బ్యాంక్ ఒక నోటీస్ ఇచ్చింది. పేపర్‌లో ఎగవేతదారులది నోటీస్ ఎప్పుడొస్తది.. మొదట సమాచారమిస్తరు.. ఒకసారి ,రెండుసార్లు ఫోన్ చేస్తరు బ్యాంకుల వాళ్లు నువ్వు అప్పు తీసుకున్నవ్.. పైసలు కట్టు అంటరు. తర్వాత మెయిల్స్ వస్తది.. ఆ తర్వాత మనుషులను పంపుతరు.. ఆ తర్వాత ఇట్లా పేపర్లు వస్తయన్నారు.అనుముల కొండల్ రెడ్డి ఇంటికి నోటీస్ పెట్టారు.. రూ. 2.89 కోట్లు అప్పు తీసుకున్నవ్.. గచ్చిబౌలి, శేరిలింగంపల్లిలోని 300 గజాల జాగా తనఖా పెట్టి రూ. 2.89 కోట్లు అప్పు తీసుకున్నవ్.. ఎప్పుడిస్తవ్ వాపస్ అని హెచ్‌డీఎఫ్‌సీ ఇంత పెద్ద అడ్వర్టైజ్‌మెంట్ వేసిందని మన్నె క్రిశాంక్ తెలిపారు. 2023లో మీరు తీసుకున్న రూ. 2.89 కోట్లు అప్పు తీర్చడానికి డబ్బులు లేవు కానీ.. ఇవాళ మీరు 50 వేల కోట్ల ఆస్తులు ఎట్లా నిర్మాణం చేస్తరు.. ఎట్లా రక్షణ వైమానిక శాఖ చైర్మన్ అయిపోతవు.. ఎట్లా నీకు రూ. 200 కోట్ల జాగాను ప్రభుత్వం ఇస్తది.. ఇంకా దారుణమేంటంటే.. ఇది 2025 కోర్టు డాక్యుమెంట్.. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్ వర్సెస్ అనుముల కొండల్ రెడ్డి బ్రదర్ ఆఫ్ చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి. ఈ ఆర్డర్ వచ్చింది 2025 నవంబర్ 26. ఈ కేసు ఏంటంటే..రేవంత్ రెడ్డి తమ్ముడు కొండల్ రెడ్డి ఇన్‌కం ట్యాక్స్ ఎగ్గొట్టేసి.. ఇన్‌కం ట్యాక్స్ కట్టకుండా కొన్ని సంవత్సరాలు దాటవేస్తుంటే.. ఆస్తులు పెరుగుతుంటే ఇన్‌కం ట్యాక్స్ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ కేసు వేశారు. ఈ కేసు వేసినప్పుడు ఎందుకు కట్టలేదు.. ఎందుకు అప్పీలు చేయలేదని అంటే కారణం ఏం చెప్పారో తెలుసా..? రేవంత్ రెడ్డి తమ్ముడు రక్షణ వైమానిక శాఖ చైర్మన్, టెసరాక్ట్ కంపెనీ చైర్మన్, కొండల్ రెడ్డికి మెమొరీ లాస్ ఉందట..ఇది కోర్టులో చెప్పారు.. అందుకే కొన్ని సంవత్సరాలు ఇన్‌కం ట్యాక్స్ కట్టలేదట. అనుముల కొండల్ రెడ్డి మెడికవర్ ఆస్పత్రిలో కంటిన్యూగా ట్రీట్‌మెంట్‌లో ఉన్నారట . ఇలాంటి మెమరీ లాస్ ఉన్నవాడికి టెసెరాక్ట్ సంస్థ పేరిట రూ. 200 కోట్ల భూమి కట్టబెట్టారని మన్నె క్రిశాంక్ ప్రశ్నించారు.

రాహుల్ గాంధీని తెలంగాణలో అడుగు పెట్టనివ్వం



హైదరాబాద్,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర యువతను, రైతులను కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ తీవ్రంగా మోసం చేశారని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మండిపడ్డారు. ఎన్నికల హామీలను నెరవేర్చకుండా రాహుల్ గాంధీ తెలంగాణకు వస్తే ఆయనను తప్పకుండా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో యువతకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసిన రాహుల్ గాంధీకి తెలంగాణలో అడుగుపెట్టే హక్కు లేదని, ఆయన పర్యటనలను అడ్డుకొని తీరతామని హెచ్చరించారు. తాము 'భారత్ సమ్మిట్' నిర్వహణకు వ్యతిరేకం కాదని వెల్లడించా రు. తెలంగాణకు కొత్త పరిశ్రమలు, పెట్టుబడులు వస్తే ఎప్పుడైనా స్వాగతిస్తామని స్పష్టం చేశారు.

రైతుల సమస్యల విస్మరణ..

రాష్ట్రంలో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్న రైతులను ఆదుకోవాల్సిన బాధ్యతను పక్కనపెట్టి, కాంగ్రెస్ నేతలు ఢిల్లీ కార్యక్రమాల్లో పాల్గొనడం సరైన పద్ధతి కాదని విమర్శించారు.రైతులకు అవసరమైన సాయం అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. 'తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రభుత్వం పదే పదే కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణవ్యాప్తంగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం దీపావళి తర్వాత విస్తృత

బీజేపీ నుంచి నేర్చుకోవాల్సిందేమీ లేదు!



న్యూఢిల్లీ, గత 12 ఏళ్లలో దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలు, సంస్థలు తీవ్రంగా దెబ్బతిన్నాయని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ పాలనలో దేశ సామాజిక, ప్రజాస్వామిక వ్యవస్థల స్వరూపానికి నష్టం జరిగిందని ఆరోపించారు. బీజేపీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) నుంచి కాంగ్రెస్ నేర్చుకోవాల్సిందేమీ లేదని స్పష్టం చేశారు. అయితే, దేశంలో పాలనా వ్యవస్థలు మళ్లీ సరైన దిశలోకి వస్తాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.తన తాజా పుస్తకం 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' విడుదలకు ముందు 'ది హిందూ'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సోనియా గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. గత 12 ఏళ్లలో దేశ ప్రజాస్వామ్యం, సంస్థాగత వ్యవస్థలకు జరిగిన నష్టాన్ని సరిదిద్దడం అంత సులభం కాదని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలో నుంచి వెళ్లిపోయిన తర్వాత కూడా వ్యవస్థలను మళ్లీ ఆరోగ్యకరమైన స్థితికి తీసుకురావడానికి సమయం పడుతుందని, రాజకీయ పార్టీలు ఎంతో కృషి చేయాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు.

బీజేపీ, ఆర్ఎస్ఎస్ నుంచి పాఠాలేమీ అవసరం లేదు..

ప్రధాని మోదీ భిన్నమైన సైద్ధాంతిక నేపథ్యం నుంచి వచ్చారని సోనియా పేర్కొన్నారు. అయితే, కాంగ్రెస్ పార్టీలోనూ రాజకీయంగా ఎదిగేందుకు అనేక మార్గాలున్నాయని చెప్పారు. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వంటి నాయకులను ఉదాహరణగా ప్రస్తావించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ నుంచి తాము నేర్చుకోవాల్సింది పెద్దగా ఏమీ లేదని వ్యాఖ్యానించారు.

2004లో ప్రధాని పదవిపై ఆలోచించలేదు..

2004లో యూపీఏ ప్రభుత్వం ఏర్పాటైన సమయంలో తాను ప్రధానమంత్రి అయి ఉంటే పాలన తీరు మరోలా ఉండేదా? అన్న ప్రశ్నకు సోనియా స్పందించారు. ప్రధానమంత్రి కావాలన్న ఆలోచన తనకు ఎప్పుడూ రాలేదని స్పష్టం చేశారు. యూపీఏ ప్రభుత్వ పాలన అనుభవం చాలా వరకు సానుకూలంగా సాగిందన్నారు. అప్పట్లో జట్టుగా పనిచేశామని, మన్మోహన్ సింగ్ ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తే, తాను పార్టీ బాధ్యతలు నిర్వహించానని వివరించారు. ఇద్దరి పాత్రలు స్పష్టంగా వేరుగా ఉండేవని పేర్కొన్నారు.

ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును రికార్డు చేయాలి



హుస్నాబాద్ :హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, ప్రజావాణిలో ప్రజల నుంచి అందుతున్న వినతులు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, నియోజకవర్గంలోని ఏడు మండలాల ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ప్రజావాణిలో ప్రజల నుంచి అందుతున్న సమస్యలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా భూ సమస్యలు, విద్యుత్, విద్యుత్ స్తంభాలు, ఇందిరమ్మ ఇళ్లు, వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించిన వినతులు ఎక్కువగా వస్తున్నాయని అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వినతిపత్రాలు సమర్పించడానికి వచ్చే సామాన్య ప్రజల పట్ల అధికారులు దయతో, గౌరవంగా వ్యవహరించాలని, ప్రతి వినతిపత్రం తప్పనిసరిగా రికార్డులో ఉండాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు. సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఏదో ఒక మండలంలో తాను స్వయంగా పాల్గొంటానని తెలిపారు.గ్రామాల్లో భర్తను కోల్పోయిన మహిళలకు వితంతు పెన్షన్ 15 రోజుల్లో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దశాబ్ద కాలంగా సొంతింటి కోసం ఎదురు చేస్తున్న పొన్నం కోమల-సమ్మయ్య ముదిరాజ్ లకు ప్రజా పాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఘనంగా మన ఇందిరమ్మ ఇంట్లో దీపావళి..కార్యక్రమంలో ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్లు యజమాని పొన్నం కోమల-సమ్మయ్య ముదిరాజ్ లకు మంత్రి పొన్నం ప్రభాకర్ బట్టలు పెట్టి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సందర్భంగా లబ్దిదారు ఇంట్లో క్రాకర్స్ కాల్చి బాణసంచా పేల్చి ఘనంగా దీపావళి జరుపుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ కౌన్సిలర్ లు, ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, ఇతర ముఖ్య నేతలు,అధికారులు పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న పేదల సొంతింటి కలను ప్రజా పాలన ప్రభుత్వంలో సాకారం చేస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేద కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపింది ఈ దీపావళి పండుగను మా ఇందిరమ్మ ఇళ్లలో జరుపుకుంటున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మొదటి దశలో పూర్తయిన 2,500కు పైగా ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి సంబరాలుహుస్నాబాద్ పట్టణంలో కోమల సమ్మయ్య ఇందిరమ్మ ఇంట్లో ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి దీపావళి వేడుకలు జరుపుకున్నాం. ప్రజా పాలన ప్రభుత్వంలో హుస్నాబాద్ నియోజకవర్గానికి మొదటి దశలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయి 2500 పైగా ఇళ్లు పూర్తయ్యాయి.500 గుడిసెల స్థానంలో ఇళ్లు, మధ్యలో నిలిచిపోయిన మరో 500 ఇళ్లకు, రెండో దశలో 1,000 ఇళ్లకు మంజూరు అయ్యాయిఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం. రెండో దశలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను వారం,పది రోజుల్లో లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించే ప్రక్రియ పూర్తి చేస్తాంరూఫ్ లెవల్‌లో ఉన్న లబ్ధిదారులు కూడా త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి.

ఫిన్‌టెక్, డిజిటల్ బ్యాంకింగ్ రంగాల్లో గ్లోబల్ పెట్టుబడులకు ప్రోత్సాహం: మంత్రి శ్రీధర్‌బాబు



హైదరాబాద్, హైదరాబాద్‌ను అంతర్జాతీయ ఫిన్‌టెక్, గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. ఇండస్ట్రీయల్ అండ్ టెక్నాలజీ ఎకోసిస్టమ్ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. హైటెక్ సిటీలో ఆర్థాఫిన్‌టెక్ కార్యాలయాన్ని మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

ప్రపంచస్థాయి డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం..

ఫిన్‌టెక్, డిజిటల్ బ్యాంకింగ్ రంగాల్లో గ్లోబల్ పెట్టుబడులకు ప్రోత్సాహం కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రపంచస్థాయి డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని వెల్లడించారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీస్‌లో పరిశోధన, అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నామని చెప్పుకొచ్చారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యవంతమైన మానవ వనరుల తయారీకి రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రైజింగ్--2047 విజన్‌లో భాగంగా గ్లోబల్ కంపెనీలకు హైదరాబాద్‌ను గమ్యస్థానంగా

ఎల్‌నినో విపత్తుకు ప్రభుత్వమే కారణమనడం దారుణం: విప్ ఆది శ్రీనివాస్



హైదరాబాద్,అబద్ధాలు ప్రచారం చేస్తూ ఇంకెన్ని రోజులు ప్రజలను మోసం చేస్తారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు ఆయన బీఆర్ఎస్ పార్టీని తీవ్రంగా విమర్శించారు.'కరోనా సృష్టికర్త కేసీఆర్ అని మేం అనలేమా?.. ఎబోలా సృష్టికర్త హరీష్ రావు అని అనలేమా?.. అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ హరీశ్ రావు. ఆయన కళ్ళు ఉండి కూడా..గుడ్డివాడిలా వ్యవహరిస్తున్నారు. కరెంట్ డిమాండ్ ఎక్కువగా ఉన్నా..మేం రైతులకు కరెంట్ ఇస్తున్నాం.మీ హయాంలో కంటే మేమే రైతులను ఎక్కువగా ఆదుకున్నాం. అబద్ధాలు ప్రచారం చేస్తే ప్రజలు ఊరుకోరు. కాళేశ్వరం కట్టి గోదావరి నీళ్లను తెలంగాణకు ఉపయోగం లేకుండా చేశారు. కృష్ణా నీటిని పక్క రాష్ట్రానికి రాసిచ్చి తెలంగాణకు మరణ శాసనం రాసింది ఎవరు.. కేసీఆర్ కాదా..' అంటూ విప్ శ్రీనివాస్ నిలదీశారు.

డిండికి నీళ్లు తీసుకురావడం సాధ్యం కాదు : కల్వకుంట్ల కవిత..

నల్లగొండ: ఏడుల నుంచి డిండికి నీళ్లు తీసుకురావడం అసాధ్యమని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. గోదావరి నీళ్లను తీసుకువస్తేనే నల్లగొండ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని అభిప్రాయపడ్డారు. నార్లాపూర్ రిజర్వాయర్ పనులు చేపడితే కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డ్యామేజ్ అయ్యిందని చెప్పుకొచ్చారు. ఇక, మహబూబ్ నగర్‌కు నీళ్లు ఇవ్వడానికే చాలా సమయం పడుతుందని, నల్లగొండకు నీళ్లు రావడం సాధ్యం కాదని తెలిపారు. ఈరోజు (శనివారం) డిండి రిజర్వాయర్‌ను కల్వకుంట్ల కవిత సందర్శించారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన చీఫ్ కవిత మాట్లాడుతూ.. బస్వాపూర్ రిజర్వాయర్ నుంచి ఉల్పర, శివన్నగూడెంకు నేరుగా గోదావరి నీళ్లు ఇవ్వవచ్చని చెప్పారు.



సంపాదకీయం

ఆదివారం 08-11-2026

స్వతంత్ర సంస్థలకు రాజకీయ క్రీనీడ

ప్రజాస్వామ్యానికి కాపలాదారులు గా ఉండాల్సిన రాజ్యాంగ సంస్థలు పాలకుల రాజకీయ పంజరంలో బందీలైతే ప్రజాస్వామ్యానికి సమాధి కట్టినట్టే! అధికారానికి ఊడిగం చేయడానికి కాదు సంస్థలున్నది.. రాజ్యాంగాన్ని కాపాడటానికే. ప్రజాస్వామ్యం అంటే ఐదేళ్లకోసారి ఎన్నికలు పెట్టడం, ఓట్లు లెక్కింపు, ఫలితాలు ప్రకటించడమే కాదు.. అధికారంలో ఉన్న వారిని ప్రశ్నించే వ్యవస్థలుగా ఉండాలి.పాలకుల నిర్ణయాలకు అడ్డుకట్ట వేయగల స్వతంత్రసంస్థలుగా ఉండాలి. అధికార దుర్వినియోగాన్ని నిలదీయగలగాలి. కానీ నేడు దేశంలో స్వతంత్ర సంస్థల స్వయంప్రతిపత్తిపై జరుగుతున్న చర్చలు ప్రజాస్వా మ్యానికి పెను హెచ్చరికగా మారుతున్నా యి. సంస్థలు స్వతంత్రంగా పనిచేయాల్సిన చోట ప్రభుత్వ నీడలో నడుస్తున్నా యనే అనుమానాలు బలపడితే అది కేవలం ఒక సంస్థ ప్రతిష్ఠకు సంబంధించిన సమస్య కాదు. దేశ ప్రజాస్వామ్య పునాదులకే ప్రమాద ఘంటిక.రాజ్యాంగ సంస్థలు అధికారంలో ఉన్న ప్రభుత్వానికి ఊడిగం చేయడానికి ఏర్పడిన కార్యాలయాలు కావు. ప్రభుత్వ నిర్ణ యాలకు గుడ్డిగా తలూపే ముద్ర వేసే యంత్రాలు అంతకంటే కావు. ప్రజల ప్ర యోజనాలను, రాజ్యాంగ విలువలను కా పాడాల్సిన బాధ్యత వాటిపై ఉంది. అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా నిర్ణ యాలు తీసుకుంటేనే స్వతంత్ర సంస్థలుగా గుర్తింపు వస్తుందా? ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిజాన్ని చెప్పే ధైర్యం లేకపోతే ఆ సంస్థలకు స్వయంప్రతిపత్తి ఉన్నట్టా? పాలకులే జవాబు చెప్పాలి. స్వతంత్రత అనేది ప్రభుత్వానికిచ్చే కానుక కాదు. అది ప్ర జాస్వామ్యం కల్పించిన రాజ్యాంగ బాధ్యత.వ ధ కాలు మూడండి2016లో జరిగిన పెద్ద నోట్ల రద్దు దేశ ఆర్థిక వ్యవస్థను కుదిపేసింది. సామాన్య ప్ర జలు బ్యాంకుల ముందు క్యూలో నిలబడ్డారు. చిరు వ్యాపారులు తీవ్రంగా నష్టపో యారు. పేదల జీవనాధారాలు దెబ్బతిన్నాయి. ఇంతటి కీలక నిర్ణయం విషయం లో రిజర్వ్ బ్యాంకు స్వతంత్రంగా వ్యవహరించిందా? ప్రభుత్వ నిర్ణయాన్ని లోతుగా పరిశీలించిందా? లేదా ముందే తీసుకున్న నిర్ణయానికి ఆమోదముద్ర వేసిందా? అనే ప్రశ్నలు ఇప్పటికీ అలాగే ఉన్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు కాపలాదారుగా ఉండాల్సిన కేంద్ర బ్యాంకు ప్రభుత్వ నిర్ణయాల ముందు స్వతంత్రతను కోల్పోతే సామాన్యుడి ఆర్థిక భద్రతకు దిక్కెవరు? ప్రభుత్వా నికి నచ్చిన నిర్ణయమే సరైనదని చెప్పే సంస్థకు స్వతంత్ర సంస్థ అనే పేరెందుకు? ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైనది ఓటు. ఆ హక్కును కాపాడాల్సిన ది ఎన్నికల సంఘం. అది ఏ ఒక్క రాజకీయ పార్టీకి అనుకూలంగా ఉండకూడదు. అధికార పార్టీకి ఒక కొలమానం, ప్రతిపక్షానికి మరో కొలమానం ఉంటే అది నిష్పక్షపాత అనిపించుకోదు. ఎన్నికల కోడ్ అందరికీ సమానంగా వర్తించాలి. అధికార బలం, ధనబలం, రాజకీయ పలుకుబడి ఎన్నికలను ప్రభావితం చేయకుండా చూడాలి. ఈసీ నిర్ణయాలపై ప్రజల్లో అనుమానాలు పెరగడం అంటే ప్రజాస్వామ్యంపై ప్రజల నమ్మకం సన్నగిల్లుతుంది. స్వతంత్ర సంస్థల స్వేచ్ఛను దెబ్బతీసే మొదటి అడుగు వాటి నియామకాల నుం చే మొదలవుతుంది. కీలక పదవుల్లో ఎవరిని నియమిస్తున్నారు?వారి అర్హత ఏంటి? వారి ఎంపికలో పారదర్శకత ఉందా? రా జకీయ విధేయతకు ప్రాధాన్యతనిస్తున్నా రా? అనే ప్రశ్నలు తప్పనిసరిగా రావాలి. అధికార పార్టీకి అనుకూలమైన వ్యక్తులనే కీలక పదవుల్లో నియమిస్తే భవిష్యత్తులో ఆ సంస్థలు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటాయనే నమ్మకం ఎలా కలుగుతుం ది? అందుకే నియామక ప్రక్రియలో అధికార, ప్రతిపక్షాల భాగస్వామ్యం, పారదర్శ కత, అర్హతలకు ప్రాధాన్యముండాలి. సం స్థల పునాదులనే రాజకీయ ప్రయోజనాలతో కలుషితం చేస్తే వాటి నుంచి నిష్ప క్ష పాతాన్ని ఆశించడం వగటికలే అవుతుంది.స్వయంప్రతివత్తి అంటే ప్రశ్నించడానికి వీల్లేని అధికారం కాదు. ప్రభుత్వ జోక్యం ఉండకూడదన్న పేరుతో నంస్థలు కూడా ఇష్టారాజ్యంగా వ్యవహరించడానికి వీల్లేదు. అధికార దుర్వినియోగం జరిగినా, నిర్ణయాల్లో తప్పులు దొర్లినా, ప్రజా ప్ర యోజనాలకు విరుద్ధంగా వ్యవహరించినా ప్రశ్నించే వ్యవస్థ ఉండాలి. ప్రజాస్వామ్య పర్యవేక్షణ, పార్లమెంటరీ సమీక్ష, న్యాయపరమైన పరిశీలనకు సంస్థలు జవాబుదారీగా ఉండాలి. కానీ ఈ పర్యవేక్షణ రాజకీయ కక్షసాధింపుకు ఆయుధంగా మార కూడదు. ప్రభుత్వ పెత్తనం ఒక ప్రమాదమైతే, జవాబుదారీతనం లేని స్వతంత్రత మరో ప్రమాదం. ఈ రెండింటి మధ్య రా జ్యాంగ సమతుల్యతే ప్రజాస్వామ్యానికి రక్షణ.దేశంలో అధికారాలు శాశ్వతం కావు. ప దవులు శాశ్వతం కావు. ప్రభుత్వాలు శాశ్వ తం కావు. కానీ రాజ్యాంగం శాశ్వత విలువలతో నిలబడాలి. నేడు అధికారంలో ఉన్నవారు రేపు ప్రతిపక్షంలో ఉండవచ్చు. అందుకే తమకు అనుకూలంగా ఉన్నప్పుడు సంస్థల స్వతంత్రతను సమర్థిస్తూ, ప్రతికూల నిర్ణయాలు వచ్చినప్పుడు వా టిపై దాడి చేసే ద్వంద్వ వైఖరిని రాజకీయ పార్టీలు విడనాడాలి. ప్రజాస్వామ్యం అం టే పాలకుల ఇష్టమే చట్టం కాదు. ప్రజల హక్కులే దాని ప్రాణం. రాజ్యాంగ సంస్థలు పాలకుల కరతాళ ధ్వనులకు అనుగుణం గా పనిచేసే వేదికలుగా మారితే ప్రజాస్వా మ్యం కేవలం ఎన్నికల తంతుగా మిగిలిపోతుంది.రాజకీయాలు చూడండిఎన్నికల సంఘం కావచ్చు, రిజర్వ్ బ్యాంకు కావచ్చు, మరే ఇతర రాజ్యాంగ సంస్థ కావచ్చు.. వాటి విధేయత ప్రభుత్వాల పట్ల కాదు, రాజ్యాంగం పట్ల ఉండా లి. వాటి నిర్ణయాలకు ప్రాతిపదిక రాజకీ య ప్రయోజనాలు కాదు, ప్రజా ప్రయోజనాలు కావాలి. అధికారాన్ని ప్రశ్నించే గొంతులను అణచివేయడం పాలన కాదు. ప్రశ్నలకు సమాధానం చెప్పడం, విమర్శలను స్వీకరించడం, తప్పులను సరిదిద్దుకోవడమే ప్రజాస్వామ్య పరిపక్వత. సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకోవాలని చూసే పాలకులు గుర్తుంచుకోవాల్సిన విషయం ఒక్కటే.. అధికారం ప్రజలు ఇచ్చేది.. రాజ్యాంగం పరిమితులు విధించేది! స్వతంత్ర సంస్థలను బలహీనపరిస్తే చివరకు బలహీనమయ్యేది పాలకులు కాదు.. ప్రజాస్వామ్యమే

శరవేగంగా కుంభమేళ పనులు



భోపాల్, దేశంలో ప్రయాగ్‌రాజ్, హరిద్వార్, ఉజ్జయిని వంటి ప్రాంతాల్లో కుంభమేళా జరుగుతుండగా.. నాసిక్ కుంభమేళాకు ప్రత్యేకత ఉంది. ఇది నాసిక్‌తో పాటు త్రయంబకేశ్వర్‌లోనూ నిర్వహిస్తారు. 1838లో త్రయంబకేశ్వర్‌లో శైవ, వైష్ణవ సాధువుల మధ్య స్నానాల ప్రాధాన్యత విషయంలో ఘర్షణలు జరగడంతో అఖాడాలను వేర్వేరు ప్రాంతాలకు తరలించారు. అప్పటి నుంచి శైవ సాధువులు త్రయంబకేశ్వర్‌లోని కుశావర్త తీర్థం వద్ద.. వైష్ణవ అఖాడాలు నాసిక్‌లోని రామ్‌కుండ్, తపోవన్ ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహించే సంప్రదాయం కొనసాగుతోంది.వచ్చే ఏడాది 3 ప్రధాన అమృత స్నానాలు జరగనున్నాయి. 2027 ఆగస్ట్ 2, ఆగస్ట్ 31, సెప్టెంబర్ 11వ తేదీల్లో జరగనున్నాయి. వీటితో పాటు నాసిక్‌లో 45, త్రయంబకేశ్వర్‌లో 29 శుభస్నాన తేదీల్లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 2027 కుంభమేళా కోసం చేపట్టిన అభివృద్ధి పనులు కేవలం తాత్కాలిక ఏర్పాట్లకే పరిమితం కావడం లేదు. మొత్తం 350కిపైగా ప్రాజెక్టులు చేపట్టగా.. వాటిలో దాదాపు 85 శాతం శాశ్వత మౌలిక సదుపాయాలుగా నిర్మిస్తున్నారు. కుంభమేళా ముగిసిన తర్వాత కూడా నాసిక్, త్రయంబకేశ్వర్ ప్రాంతాల ప్రజలకు ఇవి ఉపయోగపడేలా ప్రణాళికలు రూపొందించారు. కుంభమేళాతో పోలిస్తే ఈసారి మౌలిక సదుపాయాల కోసం పెట్టే వ్యయం దాదాపు 10 రెట్లు అధికమని కుంభమేళా మంత్రి గిరీశ్ మహాజన్ తెలిపారు. 2027 వేడుకలను పరిశుభ్రంగా, సురక్షితంగా, సమర్థంగా నిర్వహించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. గత కుంభమేళా ఎలాంటి ప్రాణనష్టం లేకుండా ప్రశాంతంగా ముగిసిన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని ఈసారి మరింత మెరుగైన ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.భక్తుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా రవాణా వ్యవస్థను విస్తరించడంపై ప్రభుత్వం ప్రధానంగా దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా దాదాపు 150 కిలోమీటర్ల మేర రహదారులను విస్తరించి, ఆధునికీకరిస్తున్నారు. గోదావరి, దాని ఉపనదులపై కొత్తగా 8 వంతెనలు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. కుంభమేళా సమయంలో భారీగా తరలివచ్చే భక్తుల రాకపోకలను సులభతరం చేయడం వీటి ప్రధాన ఉద్దేశం. ఇక నాసిక్ నగర ట్రాఫిక్ సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం చూపేలా 65.6 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డును నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టుకు సుమారు రూ.7,613 కోట్ల వ్యయం అంచనా వేశారు. రింగ్ రోడ్డు పూర్తి అయితే నగరంలోకి వచ్చే వాహనాల రద్దీ తగ్గడంతో పాటు, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని భావిస్తున్నారు.కుంభమేళాలో పవిత్ర స్నానాలకు అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. ఈ నేపథ్యంలో నాసిక్‌లో గోదావరి నది వెంట సుమారు 3.4 కిలోమీటర్ల పొడవున కొత్త ఘాట్లను నిర్మిస్తున్నారు. త్రయంబకేశ్వర్‌లోనూ అదనవు స్నాన ఘాట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. చారిత్రక ఆలయాలు, కుండాలను పునరుద్ధరిస్తున్నారు. త్రయంబకేశ్వర్ ఆలయ పట్టణాన్ని అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో 'శివ దర్శన్ పథ్' ప్రాజెక్టును చేపట్టారు. దీనివల్ల ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, ఆ ప్రాంత పర్యాటక ప్రాధాన్యత కూడా పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. కోట్లాది మంది భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించే గోదావరి నది పరిశుభ్రత ఈ కుంభమేళాలో అత్యంత కీలకమైన అంశం. నదిలోకి శుద్ధి చేయని మురుగునీరు చేరకుండా అడ్డుకునేందుకు నాసిక్‌లో భారీ మురుగునీటి నిర్వహణ ప్రాజెక్టును చేపట్టారు. ఇందులో భాగంగా 4 ఆధునిక మురుగునీటి శుద్ధి కేంద్రాలు, దాదాపు 200 కిలోమీటర్ల పొడవున మురుగునీటి పైప్‌లైన్లు నిర్మిస్తున్నారు. ఈ పనుల్లో సగానికిపైగా ఇప్పటికే పూర్తి అయ్యాయని నాసిక్ మున్సిపల్ కమిషనర్ మనీషా ఖాత్రీ తెలిపారు. కుంభమేళా ప్రారంభానికి ముందే మిగిలిన పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే నాసిక్ నగరంలో మురుగునీటి నిర్వహణ వ్యవస్థ మెరుగుపడటంతో పాటు గోదావరి కాలుష్యాన్ని నియంత్రించేందుకు దోహదపడతాయి.మహారాష్ట్రలో ఈ ఏడాది బలహీనమైన రుతుపవనాల కారణంగా పలు ప్రాంతాల్లో కరువు పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో లక్షలాది, కోట్లాది మంది భక్తులకు అవసరమైన నీటిని అందించడం, స్థానిక ప్రజల అవసరాలను కూడా సమతుల్యం చేయడం అధికారులకు సవాలుగా మారనుంది. ముఖ్యంగా పుణ్యస్నానాల కోసం గోదావరిలో తగినంత నీటి లభ్యత ఉండేలా ముందస్తు ప్రణాళికలు అవసరం. భక్తుల అవసరాలు, నగరాల రోజువారీ నీటి అవసరాల మధ్య సమన్వయం సాధిస్తామని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం నిర్మిస్తున్న మౌలిక సదుపాయాలు కుంభమేళా ముగిసిన తర్వాత కూడా కనీసం 30 ఏళ్లపాటు ఈ ప్రాంతానికి ఉపయోగపడతాయని నాసిక్–త్రయంబకేశ్వర్ కుంభమేళా అథారిటీ కమిషనర్ శేఖర్ సింగ్ వెల్లడించారు. రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు పర్యాటకం అభివృద్ధి చెందుతుందని, నాసిక్ అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా ఎదిగేందుకు ఈ ప్రాజెక్టులు తోడ్పడతాయని ఆయన పేర్కొన్నారు. మొత్తంగా 2027 సింహస్థ కుంభమేళా ఆధ్యాత్మిక వేడుకగానే కాకుండా.. ఉత్తర మహారాష్ట్రలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కీలక మలుపుగా నిలవనుంది.

స్థానిక ఎన్నికల్లో జగన్ గెలిచి 2024లో ఓడారు....కూటమికి అదే పరిస్థితి ఎదురవుతుందా ?

అమరావతి,ఏపీ రాజకీయాలను ఎవరూ తక్కువ వేయడానికి లేదు, ఇక్కడ ప్రజలు విలక్షణమైన తీర్పు ఇస్తారు. తలపండిన వారికి రాజకీయ చాణక్యత ఉన్న వారికి సైతం జనాల నాడి పట్టుకోవడం కష్టమే. ఏపీ జనాలు ఎక్కువ ఆశలు పెట్టుకుంటారు. అందుకే ఎక్కువగా సీట్లు ఇస్తారు. వార్ వన్ సైడ్ అన్నట్లుగా వారు ఓట్ల వర్షం కురిపిస్తారు. విపక్షానికి చోటే లేని స్థితి తెస్తారు. అదే వారిలో అసంతృప్తి రగిలితే తాము ఇచ్చిన సీట్లను వెనక్కి తీసుకుని మరీ పాతాళానికి ఆ పార్టీని ఎత్తి పడేస్తారు. ఇది ఇవాళా నిన్నా కాదు దశాబ్దాలుగా ఏపీలో జనం తీర్పు ఇదే తీరుగా ఉంటోంది. ఇక ఏపీలో స్థానిక ఎన్నికల్లో గెలిచిన పార్టీ ఏదీ సార్వత్రిక ఎన్నికల్లో గెలవలేదు, ఇది ఒక ట్రాక్ రికార్డు. దానికి అనేక ఉదాహరణలు కళ్ళ ముందే ఉన్నాయి.

ఆ గెలుపు కొలమానం కాదు :

స్థానిక ఎన్నికల్లో గెలిచామని ఎవరైనా సంబరపడితే అది వాపు తప్ప బలుపు కాదు అని అంటారు. ఏపీలో ప్రస్తుతం కూటమి నూరు శాతం స్ట్రైక్ రేట్ ని అర్జున్ బాడీస్ లో సాధించామని చెప్పుకుంటోంది. మంచిదే కానీ ఈ ఫలితాలు రేపటి విజయానికి భరోసా అవుతాయా అన్నదే పెద్ద చర్చ. నిజానికి చూస్తే ఏ పార్టీ అయినా అధికారంలో ఉన్నప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలను ప్రభుత్వ ప్రజాదరణకు కొలమానంగా చూపించడం కొత్తేమీ కాదు. కానీ గత ఎన్నికల చరిత్ర చూస్తే ఒక ఆసక్తికరమైన విషయం స్పష్టమవుతోంది. అదేంటి అంటే లోకల్ బాడీస్ లో గెలిచిన పార్టీ సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి పాలు కావడం. 2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ జగన్ నాయకత్వంలోని వైసీపీ మొత్తానికి మొత్తం స్వీప్ చేసి పారేసింది. పంచాయతీలు, మున్సిపాలిటీలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో వైసీపీ తిరుగులేదనిపించుకుంది. అలా వైసీపీ తన రాజకీయ ఆధిపత్యం చూపించింది.

అసెంబ్లీ ఎన్నికల్లో ఫట్ :

నిజానికి ఈ ఫలితాలు చూసిన వారు అంతా వైసీపీకి ఎదురులేదని అనుకున్నారు. కట్ చేస్తే కేవలం మూడేళ్ల తర్వాత జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికల్లో అదే వైసీపీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఏకంగా 151 అసెంబ్లీ స్థానాల నుంచి కేవలం 11 స్థానాలకు పరిమితమైంది. మరి స్థానిక సంస్థల ఎన్నికలలో వైసీపీ అత్యధిక సీట్లు అందుకుంది. పంచాయతీ వార్డు మెంబర్ నుంచి పార్లమెంట్ వరకూ వైసీపీ వారే ఉన్నారు. ఇంత మందీ మార్బలం అధికార బలం ఉన్న వైసీపీ 2024 లో ఎందుకు ఓటమి పాలు అయింది అంటే స్థానిక సంస్థల ఎన్నికలు వేరు సార్వత్రిక ఎన్నికలు వేరు అని రాజకీయ పండితులు చెబుతారు. రాజకీయ పార్టీలకు అన్ని ఎన్నికల్లో గెలిచేశామని ఉంటుంది. కానీ ఏ ఎన్నికలో పవర్ ఏమిటి ఫలితం ఏమిటి తేడా ఏమిటి అన్నది జనాలకు బాగా తెలుసు అని అంటున్నారు. అందుకే స్థానిక ఎన్నికల్లో గెలిపించిన చేత్తోనే సార్వత్రిక ఎన్నికల్లో సాగనంపుతున్నారు అని అంటున్నారు.

ధీమా పడితే మాత్రం :

అందుకే ఇప్పుడు అధికారంలో ఉన్న తెలుగుదేశం–జనసేన–బీజేపీ కూటమి కూడా ఈ రాజకీయ వాస్తవాన్ని గుర్తుంచుకోవాలని అంటున్నారు. విజయం ఎపుడూ ఊపు ఇస్తుంది. అలా లోకల్ బాడీస్ లో గెలుపు అన్నది కిక్ ఇవ్వవచ్చు. అలాగే ప్రభుత్వానికి బలం కావచ్చు కానీ ఇదే బలం శాశ్వతం అని ధీమా పడితే మాత్రం తదుపరి అసెంబ్లీ ఎన్నికల్లో గెలుస్తామనే గ్యారంటీ మాత్రం ఇవ్వదని రాజకీయ విశ్లేషణలు చెబుతున్నాయి. నిజానికి స్థానిక ఎన్నికలకూ సార్వత్రిక ఎన్నికలకూ ఎంతో తేడా ఉంది. లోకల్ బాడీస్ లో అభ్యర్థుల వ్యక్తిగత



పలుకుబడి ప్రధాంగా ఉంటుంది. అంతే కాదు గ్రామ స్థాయిలో వారికి ఉన్న మంచి సంబంధాలు కూడా జత కలుస్తాయి. ఆ మీదట అధికార పార్టీ ప్రభావం, స్థానిక రాజకీయ సమీకరణాలు కీలకంగా పనిచేసి గెలుపు గుర్రం ఎక్కేస్తారు. కానీ సార్వత్రిక ఎన్నికలు అలా ఉండవు, ఇదే ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ మొత్తం అయిదేళ్ల పనితీరును సమగ్రంగా అంచనా వేస్తారు. ఉద్యోగాలు, అభివృద్ధి, సంక్షేమం, ధరలు, ఎన్నికల హామీలు, నాయకత్వంపై విశ్వాసం వంటి అంశాలు ఇలా ఇవన్నీ కూడా నిర్ణయాత్మకంగా మారుతాయని అంటున్నారు. అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన జగన్ ప్రభుత్వం 2024లో ఓడిపోయిందని చెబుతున్నారు.

కూటమి సంగతి ఏమిటి :

లోకల్ బాడీస్ లో గెలిచాం, 2029 లో గెలుస్తామని కూటమి అంటోంది. మరి జగన్ కి ఎదురైన పరిస్థితి ప్రస్తుత కూటమికి కూడా ఎదురవుతుందా అంటే దానికీ ఎన్నో లెక్కలు ఉన్నాయి. అయిదేళ్ళ పాటు సాగే కూటమి పాలనపై ప్రజల అభిప్రాయం ఆనాటికి ఎలా ఉంటుంది, అలాగే ఎన్నికల హామీల అమలు చేశారా లేదా ఇక ప్రతిపక్షాల బలం అప్పటికి ఏ విధంగా ఉండబోతుంది. రానున్న కాలంలో రాజకీయ పరిణామాలు వీటి మీదనే ఎక్కువగా ఆధారపడి 2029 ఎన్నికల ఫలితాలు ఉంటాయని అంటున్నారు. ఇక లోకల్ బాడీస్ లో కూటమి గెలిస్తే అది రాజకీయంగా సానుకూల సంకేతమే అని భావించవచ్చు. అదే సమయంలో ఈ విజయాన్ని 2029 అసెంబ్లీ ఎన్నికల తీర్పుగా భావించడం అంటే ఇప్పటికైతే తొందరపాటు అవుతుంది అని అంటున్నారు.

మెప్పించినప్పుడే :

మొత్తం నాలుగు కోట్ల మంది జనాలు ఒకసారి 2029 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటేస్తారు. అపుడు రాష్ట్ర అంశాలే ప్రధాన పాత్ర పోషిస్తాయి. అలాగే యాంటీ ఇంకెంబెన్సీ కూడా కీలకంగా మారుతుంది. విపక్షం ఆనాటికి బలపడితే అది అప్షన్ గా ఉంటే జనాలు ఆలోచించుకుంటారు కూడా. వైసీపీ విషయంలో ఇదే కచ్చితంగా జరిగింది. జగన్‌కు 2021 స్థానిక ఎన్నికలు ఇచ్చిన రాజకీయ భరోసా 2024లో ఏ మాత్రం ఉపయోగపడలేదు అన్నది రుజువు అయింది. ఇక టీడీపీ కూటమి కూడా స్థానిక విజయాలనే 2029 గెలుపునకు హామీగా భావించకూడదనే అంటున్నారు. ఎందుకంటే ప్రజలు స్థానిక ఎన్నికల్లో ఒకలా, సార్వత్రిక ఎన్నికల్లో మరోలా తీర్పు ఇవ్వగలరని ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్ర ఇప్పటికే నిరూపించింది. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని కూటమి తన పాలనతోనే జనాన్ని గెలవాలని అంటున్నారు. జగన్ చేసిన తప్పులను కూటమి పునరావృత్తం చేయకుండా ఉండేందుకే ప్రయత్నించాలని సూచిస్తున్నారు.

ఉద్యమకారుడు వేముల లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి అండగా కాంగ్రెస్

జనగామ,తెలంగాణ ఉద్యమకారుడు వేముల లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ వుంటుందని కాంగ్రెస్ నేత కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఉద్యమకారుడు, సొంత పార్టీ నాయకుడు ఆత్మహత్య చేసుకుని మరణిస్తే కనీసం పట్టించుకోని బీఆర్ఎస్, అలాంటిది ఉద్యమ పార్టీ అని చెప్పుకోవడం విడ్డూరమని అన్నారు. బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు వేముల లక్ష్మణ్ గౌడ్ . బీఆర్ఎస్ పార్టీ కోసం అప్పు చేసి రూ.20 లక్షలు ఖర్చు చేశారు. అప్పులు తీర్చలేక, పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యమకారులకు ఎలాంటి సహాయం అందకపోవడంతో అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్నారు. లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో పాటు, ఇల్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ

కాఫీ షాపీల్లోనూ ఆఫీసు వర్క్...

బెంగళూరు,కాఫీ షాపులను కొందరు తాత్కాలిక ఆఫీసులుగా మార్చుకుంటున్నారు. కస్టమర్లకు ఇది సౌకర్యంగా ఉన్నా కేఫ్ యజమానులకు తలనొప్పిగా మారుతోంది. బెంగళూరులో ఓ కేఫ్ యజమాని ఎదుర్కొంటున్న సమస్య ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. కేవలం రూ.150 కాఫీ ఆర్డర్ చేసి, గంటల తరబడి టేబుళ్లను ఆక్రమించుకుంటున్న కస్టమర్ల వల్ల వ్యాపారం దెబ్బతింటోందని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారుబెంగళూరులోని ఇందిరానగర్‌లో ఓ వ్యక్తి రూ 60 నుంచి 70 లక్షలు పెట్టుబడి పెట్టి కెఫె ప్రారంభించారు. వ్యాపారం ప్రారంభించిన కొద్ది రోజులకే ఓ సమస్య ఎదురైంది. అక్కడికి వచ్చే కస్టమర్లు కేవలం రూ.150 విలువైన ఒక కప్పు కాఫీ మాత్రమే ఆర్డర్ చేస్తున్నారు. ఆ తర్వాత ల్యాప్‌టాప్‌లు తెరిచి గంటల తరబడి అక్కడే కూర్చుంటున్నారు. కొన్నిసార్లు రోజంతా కూడా టేబుళ్లను ఆక్రమించుకుంటున్నారు.కేఫ్‌లోని టేబుళ్లన్నీ ఇలా గంటల తరబడి కస్టమర్లతో నిండిపోవడంతో కొత్తగా వచ్చే వారికి కూర్చోవడానికి స్థలం ఉండటం లేదు. దీంతో చాలా మంది కెఫెలోకి వచ్చి సీట్లు ఖాళీగా లేకపోవడంతో వెనుదిరిగి వెళ్లిపోతున్నారు. ఒకవైపు కాఫీ ఆర్డర్ చేసిన కస్టమర్లను వెళ్లిపోవాలని చెప్పలేరు. అలా చెబితే వారు గూగుల్‌లో నెగెటివ్ రివ్యూ ఇచ్చే అవకాశం ఉంది. దానివల్ల కెఫెకు నష్టం కలుగుతుందని యజమాని ఆందోళన చెందుతున్నారు.ప్రముఖ కాఫీ చైన్లు స్టార్‌బక్స్, అఅఆ, థర్డ్ వేవ్ లో కాఫీ, స్నాక్స్ ధరలు ఎక్కువగా ఉంటాయి. కస్టమర్లు కేవలం కాఫీ, స్నాక్స్ కోసమే డబ్బులు చెల్లించడం లేదు అక్కడ కూర్చుని గంటల తరబడి గడిపే సమయానికి పరోక్షంగా చెల్లిస్తున్నారు. కెఫెలో కూర్చునే స్థలానికీ ఓ ధర ఉంటుంది.ఈ పోస్టు వైరల్ కావడంతో నెటిజన్లు రకరకాల సూచనలు చేస్తున్నారు. కెఫెలో ఎంతసేపు ఉంటే అన్ని గంటలకు కనీసం ఒక కాఫీ ఆర్డర్ చేయాలనే నిబంధన పెట్టాలని ఓ నెటిజన్ సూచించారు. కాఫీ అమ్మడం కంటే కెఫెలో గడిపే సమయానికి డబ్బులు వసూలు చేసే విధానాన్ని తీసుకురావాలి. ఎక్కువ ధర చెల్లిస్తే మెరుగైన సీటింగ్, కాఫీ, స్నాక్స్ అందించవచ్చు అని మరికొందరు అన్నారు. కొన్ని కేఫెలలో ల్యాప్‌టాప్‌ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించారు. కస్టమర్లు చేసే ఖర్చును బట్టి కెఫెలో ఉండే సమయాన్ని నిర్ణయించాలి. రూ.150 నుంచి రూ.750 వరకు బిల్లు ఉంటే గరిష్ఠంగా గంటన్నర, రూ.750 నుంచి రూ 1,500 వరకు బిల్లు ఉంటే రెండు గంటల సమయం ఇవ్వొచ్చు. వారంలో ఉదయం వేళల్లో ల్యాప్‌టాప్‌లతో పని చేసేందుకు అనుమతించి, సాయంత్రాలు, వారాంతాల్లో మాత్రం ఆంక్షలు విధించాలని మరో నెటిజన్ సూచించారు. మొత్తానికి కేఫెలలో కూర్చుని పని చేసేవారి సౌకర్యం ఒకవైపు వ్యాపార నిర్వహణ మరోవైపు ఈ రెండింటి మధ్య సమతుల్యత ఎలా సాధించాలన్న ప్రశ్న ఇప్పుడు చర్చకు దారితీసింది. కస్టమర్లకు స్వేచ్ఛ ఉండాలా? కెఫె యజమానులు సమయ పరిమితులు విధించాలా అన్నది ఆసక్తికరంగా మారింది.

నాగార్జునసాగర్ వరదకాల్వలో విష రసాయనాలు..?

నల్గొండ ,నల్గొండ జిల్లా పెద్దవూర మండలంలోని నాగార్జునసాగర్ వరదకాల్వలో నీరు రంగు మారడం, జలచరాలు చనిపోయి తేలడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. ఆదివారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు ట్యాంకర్లతో రసాయనాలు పారబోసినట్లు అనుమానిస్తున్నారు. ఈ కాల్వ ద్వారా జిల్లాలోని ఎనిమిది మండలాలకు తాగు, సాగునీరు అందుతోంది. నీటిపారుదల శాఖ అధికారులు కాల్వను పరిశీలించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ట్యాంకర్లను గుర్తించేందుకు పోలీసులు సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలిస్తున్నారు. రసాయనాల స్వరూపం, నీటిపై వాటి ప్రభావం ఇంకా తెలియాల్సి ఉంది.నల్గొండ జిల్లా పెద్దవూర మండలంలో నాగార్జునసాగర్ వరదకాల్వలో నీరు అకస్మాత్తుగా రంగు మారడం స్థానికంగా కలకలం రేపింది. గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం తెల్లవారుజామున ట్యాంకర్ల ద్వారా కాల్వలో రసాయనాలను పారబోసినట్లు గుర్తించడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. రసాయనాలు కలవడంతో కాల్వలోని నీటి రంగు మారడమే కాకుండా.. జలచరాలు చనిపోయి నీటిపై తేలడంతో పరిస్థితి తీవ్రతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాగునీ

ఓలా,ఉబర్ లకు దీటుగా విన్ గ్రూప్

హైదరాబాద్, తెలంగాణలో ఎలక్ట్రిక్ మొబిలిటీని ప్రోత్సహించడంతోపాటు విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇందులో భాగంగా 2025 డిసెంబరు 9న తెలంగాణ ప్రభుత్వం, వియత్నాంకు చెందిన విన్‌గ్రూప్ మధ్య సుమారు 3 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా ఎలక్ట్రిక్ మొబిలిటీ, క్యాబ్ సేవలు, ఛార్జింగ్ కేంద్రాలు, స్మార్ట్ సిటీ అభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. విన్‌గ్రూప్‌లో భాగమైన గ్రీన్ ఎస్ఎం ప్రధానంగా ఎలక్ట్రిక్ వాహనాలతో రవాణా సేవలను నిర్వహిస్తోంది. ఇప్పటికే 2026 జూన్ 5న ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో వెయ్యి ఎలక్ట్రిక్ కార్లతో కార్యకలాపాలు ప్రారంభించింది. భవిష్యత్తులో వాహనాల సంఖ్యను 10 వేలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్‌లోనూ ఈ సంస్థకు చెందిన కార్లు కనిపిస్తుండటంతో స్థానికంగా కార్యకలాపాల విస్తరణపై ఆసక్తి నెలకొంది. ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో గ్రీన్ ఎస్ఎం క్యాబ్స్ కిలోమీటర్‌కు రూ. 9 చొప్పున ఛార్జీ వసూలు చేస్తున్నట్లు డ్రైవర్లు చెబుతున్నారు. హైదరాబాద్‌లో ఓలా, ఉబెర్ వంటి సంస్థల్లో సాధారణంగా కిలోమీటర్‌కు రూ. 15 నుంచి రూ. 20 వరకు ప్రయాణ ఛార్జీలు ఉంటున్నాయి. అయితే ట్రాఫిక్, ప్రయాణ దూరం, డిమాండ్, వాహనం రకాన్ని బట్టి ఈ ధరలు మారుతుంటాయి. ఈ సంస్థలు డ్రైవర్ల ఆదాయం నుంచి 20 నుంచి 30 శాతం వరకు కమిషన్ తీసుకుంటున్నాయి. మరోవైపు ర్యాపిడో క్యాబ్స్ రోజువారీ సబ్‌స్క్రిప్షన్, చిన్న పాస్‌ల విధానం ద్వారా జీరో కమిషన్ మోడల్‌ను కూడా అందిస్తోంది. ఉదాహరణకు రోజుకు రూ. 3 వేల గ్రాస్ ఆదాయం వచ్చే క్యాబ్ డ్రైవర్ కంపెనీ కమిషన్ లేదా సబ్‌స్క్రిప్షన్ కింద రూ. 100 నుంచి రూ. 600 వరకు చెల్లించాల్సి వస్తోంది. పెట్రోల్, సీఎన్‌జీ కోసం రూ. 700 నుంచి రూ. 900, నిర్వహణ, టోల్ ఛార్జీల కోసం మరో రూ. 200 నుంచి రూ. 300 ఖర్చవుతున్నాయి. ఇవన్నీ పోను రోజుకు రూ. 1,200 నుంచి రూ. 1,600 వరకు మాత్రమే డ్రైవర్‌కు మిగులుతున్నట్లు అంచనా. ఈ పరిస్థితుల్లో గ్రీన్ ఎస్ఎం తక్కువ ధరలకు క్యాబ్ సేవలు అందిస్తే ప్రయాణికులు అటువైపు మళ్లే అవకాశం ఉందని డ్రైవర్లు భావిస్తున్నారు.తెలంగాణ గిగ్ వర్కర్స్ యూనియన్ 2026 ఫిబ్రవరిలో వెల్లడించిన వివరాల ప్రకారం రాష్ట్రంలో సుమారు 1.5 లక్షల మంది క్యాబ్ డ్రైవర్లు ఉన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి హైదరాబాద్‌కు వచ్చి పనిచేస్తున్న వారు మరో 15 వేల మంది వరకు ఉన్నట్లు డ్రైవర్లు చెబుతున్నారు. కొత్త సంస్థ తక్కువ ఛార్జీలతో మార్కెట్‌లోకి వస్తే ఈ భారీ డ్రైవర్ వ్యవస్థపై ఎలాంటి ప్రభావం ఉంటుందన్నది చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఓలా, ఉబెర్ డ్రైవర్లు తమకు అనుకూలమైన సమయంలో యాప్‌లో లాగిన్, లాగౌట్ అయ్యే వెసులుబాటు కలిగి ఉన్నారు. కానీ గ్రీన్ ఎస్ఎం విధానంలో డ్రైవర్లను సంస్థ నేరుగా నియమించుకుని, కార్పొరేట్ ఉద్యోగుల తరహాలో నిర్దిత పని గంటలు, సంస్థ నిబంధనల ప్రకారం పనిచేయించనున్నట్లు తెలుస్తోంది.ఢిల్లీలో సంస్థ కార్యకలాపాల తరహాలో హైదరాబాద్‌లోనూ తొలి విడతలో వెయ్యి కార్లను ప్రవేశపెడితే ఒక్కో వాహనానికి ఒకటి లేదా రెండు షిఫ్టుల చొప్పున సుమారు వెయ్యి నుంచి 2 వేల మంది డ్రైవర్లు అవసరమవుతారని అంచనా. సంస్థ సొంతంగా డ్రైవర్లను నియమించుకునే విధానం అనుసరించనుంది. ఢిల్లీ కార్యకలాపాలకు సంబంధించి రోజుకు 12 గంటలు పనిచేస్తే నెలకు రూ. 35 వేల జీతం ఇస్తున్నట్లు తెలిసింది. అయితే ఈ ఆదాయాన్ని పొందేందుకు డ్రైవర్లకు కఠినమైన నిబంధనలు విధిస్తున్నట్లు సమాచారం. కేటాయించిన రైడ్లలో కనీసం 90 శాతం అంగీకరించి పూర్తి చేయాలి. కస్టమర్ల నుంచి 4.8 రేటింగ్ సాధించాలి. బుక్ చేసిన ప్రయాణాన్ని మధ్యలో రద్దు చేయడానికి వీల్లేదు. ఢిల్లీలోని కొందరు డ్రైవర్లు ఈ నిబంధనలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ట్రాఫిక్ రద్దీ, దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడం, 10 నుంచి 12 గంటల పాటు నిరంతరంగా డ్రైవింగ్ చేయడం వల్ల అలసటకు గురవుతున్నామని చెబుతున్నారు. ఛార్జింగ్ కేంద్రాలు అందుబాటులో లేక సమయం వృథా అవుతోందని, ఆదాయ హామీ, చెల్లింపుల విషయంలోనూ సమస్యలు ఎదురవుతున్నాయని వాపోతున్నారు.

గుమ్మడి సంధ్యారాణికి డేంజర్ బెల్స్

విజయనగరం, మంత్రిగా ఉండి కూటమి ఆదేశాలను ధిక్కరించడం ఈ ఎన్నికల్లో హైలెట్ అనే చెప్పాలి. కూటమి నిర్ణయించిన అభ్యర్థులను కాకుండా తన సొంత అనుచరులకు పదవులను కట్టబెట్టాలన్న మంత్రిగారి తపన కూటమిలోని ప్రధాన పార్టీ అయిన టీడీపీకి తలనొప్పిగా మారింది. గుమ్మడి సంధ్యారాణి వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశమైంది. కూటమి పొత్తును ధిక్కరించడంతో పాటు తమ అనుచరులను రెబల్ గా దించి ఏదో సాధిద్దామని భావించి చతికలపడుతున్నారు.ఇక విషయానికి వస్తే కూటమి పొత్తుని దిక్కరించి, రాష్ట్ర స్తాయి సర్దుబాటులో జనసేనకి ఇచ్చిన సాలూరు మున్సిపాలిటీని జనసేనకి వదలకుండా టీడీపి నుండి రెబల్ ని దింపి, ప్రచారం కూడా చేసారు. ఎక్కడా పొత్తు దర్మాన్ని పాటించకుండా వార్డుల్లో కూడా జనసేన మీద పోటీ పెట్టారు. ఇది గుమ్మడి సంధ్యారాణికి అవమానంగానే చూడాలి. తొలిసారి ఎమ్మెల్యే అయి, తొలిసారి మంత్రి పదవి లక్కుతో పొంది పార్టీ నాయకత్వం ఆదేశాలను ధిక్కరించడాన్ని పలువురు మిత్ర పక్ష పార్టీ నేతలు తప్పుపడుతున్నారు సాలూరు నియోజకవర్గానికి గుమ్మడి సంధ్యారాణి తొలిసారి గెలిచారు. ఒకరకంగా చెప్పాలంటే సాలూరు నియోజకవర్గంలో టీడీపీకి పట్టులేదు. కూటమి హవాలో గెలిచారు. గతంలో రెండుసార్లు పోటీ చేసి ఓటమి పాలయిన గుమ్మడి సంధ్యారాణి గాలి వాటంలో గెలిచారు. తనకున్న సామాజికవర్గం కారణంగా ఎమ్మెల్సీ పదవిని అంతకు ముందు పొందారు. టీడీపీకి నమ్మకమైన నేతగా నిలిచినప్పటికీ గుమ్మడి సంధ్యారాణి మున్సిపల్ ఎన్నికల్లో సాలూరు మున్సిపాలిటీలో రెబల్ ను బరిలోకి దించి తమ పార్టీ నేతలకే సవాల్ విసిరారు. కానీ మంత్రి గారి చర్యలను కూటమి పార్టీల కార్యకర్తలు సమర్థించలేదు. కూటమిలో పొత్తులో భాగంగా అది జనసేనకు కేటాయించారు. కానీ తన అనుచరుడి కోసం రెబల్ గా దించి తప్పు చేశారంటూ సొంత పార్టీ నేతలే మంత్రిగారి మీద కారాలు, మిరి?యలు నూరుతున్నారు. మరొకవైపు జనసేన నేతలు కూడా ఇప్పటకే మంత్రి గుమ్మడి సంధ్యారాణిపై తమ పార్టీ నాయకత్వానికి ఫిర్యాదు చేశారు.... అయితే జనసేన అభ్యర్థి గెలవడంతో ఇక గుమ్మడి సంధ్యారాణి సీన్ చెప్పకనే తెలిసిపోయిందంటున్నారు. ఇక మున్సిపల్ ఎన్నికలతో ఊరుకోని గుమ్మడి సంధ్యారాణి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ తన మద్దతుదారులను రెబల్ గా బరిలోకి దింపారు. జనసేన కు దక్కాల్సిన వాటాను తాము దక్కించుకుని క్రెడిట్ కొట్టేయాలనుకున్న మంత్రి గారి ఆలోచన రివర్స్ అయిందనే అనుకోవాలి. కూటమి లోని టీడీపీ నాయకత్వం కూడా గుమ్మడి సంధ్యారాణిపై చర్యలు తీసుకోకపోవడం ఒకింత జనసైనికులకు ఆగ్రహాన్ని తెప్పించింది. సాలూరులో వరసగా కాంగ్రెస్, వైసీపీలు మూడు ఎన్నికల్లో గెలిచాయి. కానీ మొన్న గాలివాటాన గెలిచిన గుమ్మడి సంధ్యారాణి మాత్రం తాను ఏదో పెద్ద లీడర్ అని పోజులివ్వడం మాత్రం సొంత పార్టీ నేతలకే నచ్చడం లేదు. ఇప్పటికైనా తీరు మార్చుకోకపోతే గుమ్మడికి మంత్రి పదవి ఊడటం ఖాయమన్న కామెంట్స్ కూటమి పార్టీల నేతల నుంచి వినిపిస్తుంది.

తండ్రి బాటలో వంగవీటి రాధా.....



విజయవాడ, విజయవాడ రాజకీయాల్లో వంగవీటి కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఒకప్పుడు కార్పొరేటర్‌గా మొదలైన ఆ కుటుంబ రాజకీయ ప్రస్థానం.. ఎమ్మెల్యే పదవి మీదుగా ఇప్పుడు నగర మేయర్ పీఠం వరకు చేరింది. తండ్రి వంగవీటి మోహన రంగా రాజకీయాల్లో సంపాదించుకున్న గుర్తింపును కొనసాగిస్తూ ఆయన కుమారుడు వంగవీటి రాధాకృష్ణ మరో కీలక విజయాన్ని అందుకున్నారు. 25 ఏళ్ల వయసులోనే ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన.. ఇప్పుడు 47 ఏళ్లకు విజయవాడ మేయర్ ఎన్నికల్లో విజయం సాధించారు. జనసేన అభ్యర్థిగా బరిలోకి దిగిన రాధా.. వైసీపీ అభ్యర్థి రాయన భాగ్యలక్ష్మిపై 1,30,912 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కాంగ్రెస్, వామపక్షాల మద్దతుతో పోటీ చేసిన స్వతంత్ర అభ్యర్థి ఏబీ వెంకటేశ్వరరావుకు 12,642 ఓట్లు వచ్చాయి.వంగవీటి రాధాకృష్ణ రాజకీయాల్లోకి రావడానికి ముందే ఆయన కుటుంబానికి విజయవాడలో బలమైన రాజకీయ పునాది ఉంది. తండ్రి మోహన రంగా 1985లో విజయవాడ తూర్పు నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన హత్య అనంతరం రాజకీయాల్లోకి వచ్చిన తల్లి రత్నకుమారి కూడా అదే నియోజకవర్గం నుంచి 1989, 1994 ఎన్నికల్లో వరుసగా విజయం సాధించారు.అయితే 1999 ఎన్నికల నాటికి రాజకీయ సమీకరణాలు మారిపోయాయి. టీడీపీలో చేరిన రత్నకుమారికి ఆ ఎన్నికల్లో టికెట్ దక్కలేదు. ఆమె స్థానంలో బరిలోకి దిగిన సినీ నటుడు కోట శ్రీనివాసరావు విజయం సాధించారు. ఈ పరిణామాల తర్వాత వంగవీటి కుటుంబ రాజకీయ వారసత్వాన్ని కొనసాగించేందుకు రాధాకృష్ణ సిద్ధమయ్యారు. 2003 చివర్లో రాధాకృష్ణ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. డిసెంబర్ 26న మోహన రంగా వర్ధంతి సందర్భంగా విజయవాడలో నిర్వహించిన సభలో అప్పటి పీసీసీ అధ్యక్షుడు డి.శ్రీనివాస్, కాంగ్రెస్ నేత దాసరి నారాయణరావు సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.మరుసటి ఏడాదే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయవాడ తూర్పు నుంచి పోటీ చేసి గెలిచారు. అప్పటికి ఆయన వయసు కేవలం 25 ఏళ్లు. చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగుపెట్టడం రాధాకృష్ణ రాజకీయ జీవితంలో తొలి పెద్ద మైలురాయిగా నిలిచింది.ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రాధాకృష్ణ రాజకీయ ప్రయాణం ఒకే పార్టీలో సాగలేదు. 2008లో చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో చేరారు. 2009 ఎన్నికల్లో విజయవాడ సెంట్రల్ నుంచి పోటీ చేసినా విజయం దక్కలేదు. తర్వాత 2012లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2014 ఎన్నికల్లో విజయవాడ తూర్పు నుంచి మరోసారి అదృష్టం పరీక్షించుకున్నప్పటికీ ఓటమి ఎదురైంది. 2019 ఎన్నికలకు ముందు టీడీపీలో చేరిన ఆయన.. ప్రత్యక్ష ఎన్నికలకు దూరంగా ఉంటూ పార్టీ స్టార్ క్యాంపెయినర్‌గా వ్యవహరించారు. 2024 ఎన్నికల సమయంలోనూ కూటమి అభ్యర్థుల తరపున ప్రచారం చేశారు. ఈ క్రమంలో ఆయనకు ఎమ్మెల్సీ పదవి దక్కవచ్చని, మంత్రి పదవి కూడా రావచ్చని రాజకీయ వర్గాల్లో చర్చ జరిగింది. కానీ చివరకు ఆయన రాజకీయ ప్రయాణం మరో మలుపు తిరిగిందిటీడీపీలో సుమారు ఏడేళ్లు కొనసాగిన రాధాకృష్ణ.. విజయవాడ స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు జనసేనలో చేరారు. కూటమి తరపున జనసేన అభ్యర్థిగా మేయర్ ఎన్నికల్లో పోటీకి దిగారు. ఈసారి ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి వచ్చిన ఆయన భారీ మెజారిటీతో విజయం సాధించారు. దీంతో ఎమ్మెల్యేగా మొదలైన ఆయన ఎన్నికల ప్రస్థానంలో మరో కీలక ఘట్టం చేరింది.వంగవీటి కుటుంబానికి విజయవాడ నగర రాజకీయాలతో ఉన్న అనుబంధం ఈ విజయంతో మరోసారి తెరపైకి వచ్చింది. 1981లో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో మోహన రంగా కృష్ణలంకలోని 40వ డివిజన్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి కార్పొరేటర్‌గా గెలిచారు. అప్పటికి ఆయన ఓ హత్య కేసులో జైలులో ఉన్నప్పటికీ ఎన్నికల్లో విజయం సాధించడం అప్పట్లో ప్రత్యేకంగా నిలిచింది. కార్పొరేటర్‌గా మొదలైన మోహన రంగా రాజకీయ ప్రస్థానం తర్వాత ఎమ్మెల్యే స్థాయికి చేరింది. ఇప్పుడు అదే నగరంలో ఆయన కుమారుడు మేయర్ ఎన్నికల్లో గెలుపొందారు. తండ్రి నగర కార్పొరేటర్‌గా పనిచేసిన చోట కుమారుడు మేయర్ పీఠాన్ని దక్కించుకోవడం ఈ కథనంలో మరో ఆసక్తికరమైన అంశం. 1979లో కృష్ణా జిల్లా పెనమలూరులో జన్మించిన రాధాకృష్ణ.. గుంటూరులో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. అనంతరం తమిళనాడులోని సేలంలో వినాయక మిషన్స్ మెడికల్ కాలేజీలో మెడిసిన్ చదివేందుకు చేరారు. అయితే వైద్య విద్యను మధ్యలోనే వదిలేసి రాజకీయాల వైపు అడుగులు వేశారు. అలా ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రయాణం ఇప్పుడు విజయవాడ మేయర్ ఎన్నికల్లో విజయంతో మరో మైలురాయిని చేరుకుంది.

కాంగ్రెస్‌కు షర్మిల అవసరముందా...జగన్‌ను టార్గెట్ చేయడమే రాజకీయమా ?

అమరావతి,కాంగ్రెస్ పెద్దలు గమనిస్తున్నారో లేదో కానీ ఏపీలో కాంగ్రే పూర్తిగా వట్టిపోయింది. స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులు పోటీ చేయడానికి ముందుకు వచ్చినా పట్టించుకునే వారే లేరని వాపోతున్న నేపథ్యం ఉంది. ఇక ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల పాత్ర గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది అన్న భావన ఉంది. ఆమె స్థానిక ఎన్నికల వేళ కనీసం పార్టీ వైపు కన్నెత్తి చూడలేదు అన్న ఆరోపణలు ఉన్నాయి. ఎంతసేపూ ఆమె తన అన్న జగన్ ని విమర్శించేందుకే పరిమితం అవుతున్నారు అన్నది కూడా ఉంది. రాజకీయాలో రక్త సంబంధాలకు తావు లేదు, అయితే వైసీపీ అధినేతగా మాజీ సీఎం గా ఆయన్ని విమర్శించడం లేదు, సొంత వ్యవహారాల మీదనే ఆమె విమర్శలు చేస్తున్నారు అన్నది మాత్రం చర్చగా ఉంది.

ఆమె వల్ల లాభమేంటి :

రెండేళ్ల క్రితం ఏపీ కాంగ్రెస్ కి అధినేతగా షర్మిలను తీసుకుని వచ్చారు. ఈ క్రమంలో పార్టీకి ఏమైనా మేలు జరిగిందా అంటే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుగా ఉంది. వైఎస్సార్ కూతురు అన్న కారణంగానే ఆమెకు ఈ పదవి దక్కింది. కానీ ఆమె మాత్రం కాంగ్రెస్ ని ఏ విధంగానూ బలోపేతం చేయలేకపోయారు అన్నది నిశితమైన విమర్శగా ఉంది. ఆమె జగన్ ని టార్గెట్ చేస్తోంది. అది మీడియాలో వస్తోంది. ఆ హైప్ తోనే చాలు అనుకుంటే కాంగ్రెస్ పెద్దలు ఏపీ వైపు చూడాల్సిన అవసరం లేదని అంటున్నారు. ఎంతసేపూ వ్యక్తిగత విమర్శలకు ఆమె ప్రాధాన్యత ఇస్తారు అన్నది కూడా కాంగ్రెస్ లోనూ జనంలో ఉన్న భావనగా కనిపిస్తోంది.

ఎన్డీయేకు వ్యతిరేకంగా :

కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో ఎన్డీయేకు వ్యతిరేకంగా తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తోంది. మరి కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వానికి ఊపిరి ఇస్తున్న టీడీపీ జనసేన బీజేపీ కూటమి మీద ఏపీలో కాంగ్రెస్ ఎంతలా పోరాడాలి. మచ్చుకైనా అది కనిపిస్తోందా అంటే లేనే లేదు అన్నదే జవాబుగా వస్తోంది. కాంగ్రెస్ అంటేనే దానికి ప్రత్యేకమైన రాజకీయ సిద్ధాంతం ఉంది. మరి దానికి ఏపీలో ఏ మేరకు షర్మిల తీసుకుని వెళ్తున్నారు అన్నది మరో ప్రశ్న. షర్మిల మాత్రం ఏపీలో కూటమి మీద విమర్శలు చేయడం కంటే జగన్ ని టార్గెట్ చేయడం మీదనే ఫోకస్ పెడుతున్నారు అని అంటున్నారు. నిజానికి జగన్, షర్మిల మధ్య వ్యక్తిగత కుటుంబ సంబంధిత వివాదాలు రాజకీయంగా కూడా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అవే ఇప్పుడు కాంగ్రెస్ వైపు నుంచి కూడా హైలెట్ అవుతున్నాయి. ఆ పార్టీ అజెండా అదే అన్నట్లుగా సెట్ చేసేశారు.

కాంగ్రెస్ పట్ల ప్రేమతోనా :

ఇక్కడ మరో ప్రశ్న కూడా ఉంది. షర్మిల కాంగ్రెస్ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరారా లేక కుటుంబ విభేదాలతో అన్న జగన్ కి వ్యతిరేకంగా రాజకీయంగా ఎదుర్కోవాలని చేరారా అంటే దానికి ఆమె కాంగ్రెస్‌లో చేరడానికి ఆస్తుల వివాదమే కారణమని నిర్ధారించే ఆధారాలు బహిరంగంగా లేవు కానీ జరుగుతున్న పరిణామాలు కుటుంబ వివాదాలు, రాజకీయ విమర్శలు ఇవన్నీ జనంలో చర్చగా ఉన్నపుడు ఈ తరహా అనుమానాలు జనంలో వ్యక్తమవుతున్నాయి. షర్మిల జాతీయ పార్టీకి సంబంధించి ఏపీకి ఒక నాయకురాలు. కానీ ఆమె రాజకీయాన్ని వ్యక్తిగత వివాదాలు అధిగమించేలా ప్రభావం చూపడం వల్లనే జనంలో ఈ భావన కలుగుతోంది అని అంటున్నారు.

ఏపీలో కాంగ్రెస్ ఐసీయూలోకి :

ఇప్పుడు కరడు కట్టిన కాంగ్రెస్ అభిమానులు అంతా దీని మీదనే చర్చించుకుంటున్నారు. వైఎస్సార్ చర్మిషాతో ఆయన కుమార్తె కాంగ్రెస్ పగ్గాలు చేపడితే పార్టీకి కొత్త ఊపు వస్తుందని భావించే వారు ఖంగు తినేలా రెండేళ్ల షర్మిల పీసీసీ చీఫ్ వ్యవహారం సాగింది అని అంటున్నారు. నిజానికి కాంగ్రెస్ కార్యకర్తలు ఆశించేది కుటుంబ వివాదాలపై ఆమె స్పందనలు కాదు రాష్ట్రంలో తమ పార్టీని తిరిగి నిలబెట్టే నాయకత్వం అని గట్టిగానే చెబుతున్నారు. ఇక నిజం చెప్పాలీ అంటే షర్మిల రాకముందే ఏపీలో కాంగ్రెస్ తీవ్రంగా దెబ్బ తిని ఉంది. అలాంటి పార్టీని పైకి తీసుకుని వస్తారనే షర్మిలకు ఈ బాధ్యతలు అప్పగించారు. అయితే ఆమె వచ్చిన తర్వాత కాంగ్రెస్ పరిస్థితి ఎంత మెరుగుపడిందనేది కూడా ఇక్కడ పరిశీలిస్తే ఎక్కడ వేసిన గొంగళి అన్న జవాబు వస్తుంది.

సీట్లూ లేవు, ఓట్లూ లేవు :

కాంగ్రెస్ కి గత మూడు ఎన్నికల్లో ఒక్క సీటు కూడా అసెంబ్లీలో లేదు, ఇక షర్మిల నాయకత్వంలో 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పోరాడింది. అపుడు కూడా



ఒక్క అసెంబ్లీ స్థానాన్ని కూడా గెలుచుకోలేదు, అదే విధంగా పార్టీ ఓట్ల శాతం కూడా చాలా తక్కువ స్థాయిలోనే ఉందని అంటున్నారు. మరో వైపు షర్మిల స్వయంగా కడప లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆమెకు సుమారు 1.41 లక్షల ఓట్లు వచ్చాయి ఇక్కడ షర్మిల గెలుపు సాధించకపోయినా కాంగ్రెస్‌కు కొంత రాజకీయ చర్చను తీసుకురాగలిగారని అంటారు, ఆ మేరకు మాత్రమే సంతృప్తి పడాల్సి ఉంది.

పార్టీ నిర్మాణం ఏదీ :

వైసీపీలోకి కాంగ్రెస్ మొత్తం షిఫ్ట్ అయిపోగా అరకొరగా మిగిలిన పార్టీని పునర్నిర్మించే విధంగా షర్మిల ఏ మేరకు చర్యలు తీసుకున్నారు అన్నది ఇక్కడ ప్రశ్న. షర్మిల వల్ల కాంగ్రెస్ కి ఎంతో కొంత ప్రచారం వచ్చింది, అది మీడియాలోనే. కానీ గ్రాస్ రూట్ లో కాంగ్రెస్ అలాగే ఉంది అని అంటున్నారు. గ్రామాలలో ఈ రోజుకీ కాంగ్రెస్ కి ఎంతో కొంత ఓటు ఉంది, మరి దానిని పటిష్టం చేసే విధంగా యాక్షన్ ప్లాన్ ఉందా అనే లేదు అని జవాబు ఉంది. షర్మిల గతంలో రాష్ట్ర వ్యాప్త పర్యటనలు చేశారు, ఫలితాలు మాత్రం పెద్దగా లేవని అంటున్నారు. ఇక వచ్చే ఎన్నికలకు రెండేళ్ళ సమయం ఉంది. కాంగ్రెస్ కి పోటీ చేసేందుకు ఎంతమంది గట్టి అభ్యర్థులు ఉన్నారు అంటే కూడా సమాధానం లేదు.

కూటమి మీద ఉదాసీనత :

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు సాగాయి. ఎన్నో సమస్యలు ఏపీలో ఉన్నాయి. ప్రభుత్వ నిర్ణయాలు, ఎన్నికల హామీలు, ఉద్యోగాలు, పెట్టుబడులు, రైతుల సమస్యలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వంటి అంశాలపై ప్రతిపక్ష పార్టీలు నిరంతరం ప్రశ్నించాల్సి ఉంది. ఈ విషయంలో కాంగ్రెస్ నాయకురాలిగా షర్మిల ఏమి చేస్తున్నారు అన్నది కూడా చర్చగా ఉంది. కూటమి మీద షర్మిల విమర్శలు తక్కువగా ఉన్నాయన్న భావన ఇక్కడే జనంలో ఏర్పడుతోంది. జాతీయ స్థాయిలో ఇండియా కూటమి ఎన్డీయేని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. మరి ఏపీలో వామపక్షాలతో కలసి కాంగ్రెస్ కూటమిని గట్టిగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందా లేదా అంటే కూడా జవాబు వెతుక్కోవాల్సి వస్తోంది.

ఆమెకు ఉన్న ఇమేజ్ తో :

ఇక షర్మిల అంటే ఒక ఇమేజ్ జనంలో ఉంది. ఆమె వైఎస్సార్ కుమార్తె. జగన్ సోదరి, దానితో పాటు గతంలో వైసీపీ తరపున సుదీర్ఘ పాదయాత్ర చేసిన నాయకురాలిగా ఆమెకు ప్రజల్లో గుర్తింపు ఉంది. అయితే అదొక్కటి సరిపోదు రాజకీయాల్లో నిరంతరం పనిచేస్తేనే ప్రజల మద్దతు దక్కుతుంది. ఈ నేపథ్యం నుంచి చూసినపుడు పీసీసీ చీఫ్ గా షర్మిల వల్ల కాంగ్రెస్ కి ఒనగూడింది పెద్దగా లేదని అంటున్నారు. షర్మిల బలంగా నిలిచినట్లు అయితే వైసీపీ నుంచి కానీ ఇతర పార్టీల నుంచి కానీ పాత కాంగ్రెస్ నాయకులు వచ్చి చేరాలి కదా. అలాగే కొత్త నాయకత్వం గ్రామాలలో తయారు కావాలి కదా. అది జరగడం లేదు అంటే ఆమె నాయకత్వం మీద పార్టీలోనూ ప్రశ్నలు మొదలవుతున్నాయని అనుకోవాల్సిందే.

షర్మిలకు అది సవాల్ :

ఏపీలో కాంగ్రెస్ కి గత వైభవం తీసుకుని రావడం అంత సులభం కాదు. ఉనికి కోసం పోరాడుతూ దశాబ్దానికి పైగా బలహీనంగా ఉన్న పార్టీని పునర్నిర్మించాలంటే చాలా కష్టపడాలి. ఈ క్లిష్ట బాధ్యతలను షర్మిల తీసుకున్నారు కానీ ఆమె తన ప్రాధాన్యతల విషయంలోనే తడబడుతున్నారు అని అంటున్నారు ఆమె జగన్ కి రాజకీయ ప్రత్యర్థిగా రుజువు చేసుకోవాలని చూస్తున్నారు. అలాగే వైఎస్సార్ వారసత్వం తనదే అని చాటి చెప్పాలని అనుకుంటున్నారు. అందుకే ఆమె జగన్ ని టార్గెట్ చేస్తున్నారు.

కనిపించని అధికార పార్టీ ప్రభావం

వరంగల్ :వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠ రేపుతున్నాయి. వరంగల్- ఖమ్మం- నల్గొండ, మహబూబ్‌నగర్- రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గాలను కైవసం చేసుకోవడం ద్వారా తమ రాజకీయ ఆధిపత్యాన్ని చాటాలని అధికార కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఇప్పటికే మహబూబ్‌నగర్- రంగారెడ్డి- హైదరాబాద్ స్థానానికి సామ రామ్మోహన్ రెడ్డిని, వరంగల్- ఖమ్మం- నల్గొండ స్థానానికి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని అభ్యర్థులుగా ప్రకటించి ముందడుగు వేసింది. అయితే ఓటరు నమోదు ప్రక్రియలో మాత్రం కాంగ్రెస్ పార్టీ బాగా వెనుకబడినట్లు వార్తలు అందుతున్నాయి.ఎన్నికల పోరులో గెలుపోటములను ప్రభావితం చేసే అత్యంత కీలకమైన ఓటరు నమోదు ప్రక్రియ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. పట్టభద్రుల ఓటరు నమోదుకు నవంబర్ 6 చివరి తేదీగా ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ గడువు ముగిసినప్పటికీ, నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ వరకు ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని అఖా స్పష్టం చేశారు. గతంలో ఓటర్లుగా ఉన్నవారు సైతం మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాలన్న నిబంధన ఉండటంతో, పెద్ద ఎత్తున అర్హులను నమోదు చేయించడం పార్టీల ముందున్న అతిపెద్ద సవాలు.ఎమ్మెల్సీ ఎన్నికలను అత్యంత సీరియస్‌గా తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, ఓటరు నమోదుపై ప్రారంభం నుంచే పార్టీ శ్రేణులను అప్రమత్తం చేస్తూ వస్తున్నారు. నిరుద్యోగులు, ఉద్యోగులు, యువతను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేసి బలమైన ఓటు బ్యాంకును సృష్టించుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయినా, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ కేడర్ ఆశించిన స్థాయిలో వేగం పుంజుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పార్టీ నాయకత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ఓటర్లను నమోదు చేయించడంలో కొంత నిర్లిప్తత ప్రదర్శించినట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇతర పార్టీలతో పోలిస్తే, అధికారంలో ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఆశించినంతగా గ్రౌండ్ వర్క్ జరగలేదన్న గుసగుసలు పార్టీ వర్గాల్లోనే చర్చనీయాంశమయ్యాయి.ఓటరు నమోదులో కేడర్ వెనుకబడిందన్న వార్తలు, నివేదికలు అధిష్టానాన్ని అప్రమత్తం చేశాయి. దీంతో చివరి గడువు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ నాయకత్వం మరింత దూకుడు పెంచింది. పార్టీ శ్రేణులకు మరోసారి గట్టి హెచ్చరికలు జారీ చేస్తూ, మిగిలిన సమయంలోనైనా వేగంగా దరఖాస్తులు పూర్తి చేయ

వైఎస్ గౌరవించారు - జగన్ కించపరిచారు...



అమరావతి,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒకప్పుడు నంబర్-2గా చక్రం తిప్పి, ఆ తర్వాత పార్టీకి దూరమైన మాజీ ఎంపీ వి. విజయసాయిరెడ్డి శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో జగన్ తనను ఘోరంగా అవమానించారని ఆవేదన వ్యక్తం చేసారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో, పార్టీలో తాను ఎదుర్కొన్న దారుణమైన పరిస్థితులను, మానసిక క్షోభను ఆయన మొదటిసారి బాహాటంగా వెళ్లగక్కారు. నేను భరించి, భరించి.. ఇక ఏమాత్రం భరించలేని పరిస్థితుల్లో నన్ను బలవంతంగా బయటకు గెంటేస్తే బయటపడిన వ్యక్తిని అంటూ ఆయన చెప్పుకొచ్చారు. జగన్ అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో తన ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా 70కి పైగా సందర్భాల్లో తీవ్ర అవమానాలకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డితో తనకున్న దశాబ్దాల అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ విజయసాయిరెడ్డి తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. వైఎస్సార్ తన జీవితంలో ఏనాడూ తనను కించపరచలేదని, అత్యంత గౌరవప్రదంగా చూసుకున్నారని గుర్తుచేశారు. కానీ దురదృష్టవశాత్తూ ఆయన కుమారుడైన జగన్ పాలనలోనే తనకు నిరంతర అవమానాలు, ఈసడింపులు ఎదురయ్యాయని కుండబద్దలు కొట్టారు. జగన్ క్లిష్ట సమయాల్లో ఉన్నప్పుడు, జైలు జీవితం గడిపిన రోజుల్లో పార్టీని, కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ నిలబడిన తనకు.. అధికారం వచ్చాక దక్కిన బహుమానం కేవలం అవమానాలు, ఛీత్కారాలేనని ఆయన కళ్లల్లో నీళ్లు తిరుగుతూండగా చెప్పారు.ఈ మొత్తం వ్యవహారంలో జగన్ తన సొంత ఆలోచనలతో కాకుండా, చుట్టూ చేరిన కోటరీ చెప్పే చెప్పుడు మాటలు విని తనను బలిపశువును చేశారని విజయసాయిరెడ్డి ధ్వజమెత్తారు. పార్టీలో అసలైన విధేయులను పక్కనబెట్టి, కొందరు స్వార్థపరులైన సలహాదారులు, నాయకుల మాటలకు జగన్ తలొగ్గారని మండిపడ్డారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలు చెప్పే ప్రయత్నం చేస్తే తనపై అనుమానాలు పెంచుకున్నారని, నిరంతరం పొగబెట్టి చివరకు గెంటేసే పరిస్థితి కల్పించారని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఒక నాయకుడికి చెప్పుడు మాటలు వినే అలవాటు ఉంటే పార్టీలు ఎలా నాశనమవుతాయో, సహచరులు ఎలా దూరమవుతారో చెప్పడానికి వైసీపీనే సాక్ష్యమన్నారు.

ఆధార్ ప్లేసులో ఓటర్ ఐడీ.. కేంద్రం మరో దుమారం?



న్యూఢిల్లీ,ఆధార్ కార్డ్.. దేశంలోని ప్రతీ పౌరుడి వద్ద ప్రస్తుతం ఈ భారత బయోమెట్రిక్ గుర్తింపు కార్డు ఉంది. ఇది లేనిదే ఎక్కడా పని జరగదు. అన్నింటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రధాన ఐడీ కార్డుగా జనాలు వాడేస్తున్నారు. అంతడి ప్రాధాన్యం కలిగిన ఆధార్ కార్డును ఇప్పుడు కేంద్రం పక్కన పెట్టబోతోందా? దాని ప్లేసులో ఓటరు గుర్తింపు కార్డును తీసుకురాబోతోందా? అంటే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి కారణం కేంద్రమంత్రి లలన్ సింగ్ తాజాగా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రధాన ఐడీగా ఆధార్ కార్డ్ స్థానంలో ఓటరు ఐడీ, బయోమెట్రిక్ వెరిఫికేషన్ ప్రవేశపెట్టే అవకాశం ఉందని పేర్కొనడమే కారణం.సాధారణంగా సంక్షేమ పథకాల్లో అక్రమాలను అరికట్టడం.. అనర్హులు లబ్ది పొందకుండా చూడడం.. నిజమైన అర్హులకు ప్రభుత్వ సాయం అందించడం వంటి లక్ష్యాలు ప్రభుత్వానికి ఉంటాయి. కానీ ఈ నిర్ణయం అమల్లోకి వస్తే ఓటరు ఐడీ లేని వారికి పథకాలు అందకుండా పోయే ప్రమాదం ఉంది. ఎస్ఐఆర్ తో చాలా మంది ఓట్లు గల్లంతయ్యాయి. అది తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశాలున్నాయి.ఓటరు ఐడీ అనేది ప్రతీ భారతీయుడికి ఆటోమేటిక్ గా లభించే గుర్తింపు పత్రం కాదు.. ఓటు హక్కు పొందేందుకు నిర్దేశించిన అర్హతలు.. ఓటరు జాబితాలో పేరు నమోదు వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఆధార్ కార్డ్ అందరికీ లభించేలా ఏర్పాట్లున్నాయి. కానీ ఓటరు ఐడీ ఎన్నికల వ్యవస్థలో ప్రస్తుతం ఎస్ఐఆర్ తో ముడిపడి ఉండడంతో అది అంత ఈజీగా వచ్చేలా లేదు. ఇప్పటికే దేశంలో సర్ ప్రక్రియతో కోట్ల ఓట్లను తొలగించారని ప్రతిపక్షాల ఆందోళనలతో వివాదాలున్నాయి. ప్రజల్లోనూ ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలాంటి సమయంలో ఓటర్ ఐడీని సంక్షేమ పథకాలకు తప్పనిసరి చేస్తే ఓటరు జాబితాలో పేరు లేని అర్హుల పరిస్థితి ఏంటన్నది ఇప్పుడు అందరినీ కంగారు పెడుతున్న ప్రశ్న.దేశంలో వలస కార్మికులు, నిరాశ్రయులు, వృద్ధులు, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే నిరుపేదలకు గుర్తింపు సమస్యలు ఇప్పటికీ ఎదుర్కొంటున్నారు. చిరునామా మారడం.. పత్రాలు అందుబాటులో లేకపోవడం.. పేర్లలో తప్పులు ఉండడం వంటి కారణాలతో ప్రభుత్వ పథకాల లబ్ధికి దూరమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి.ఓటరు ఐడీతోపాటు బయో మెట్రిక్ ధ్రువీకరణను కూడా తప్పనిసరి చేస్తే కొత్త సమస్యలు వస్తాయి. ముఖ్యంగా వృద్ధులు, శారీరక శ్రమ చేసే కార్మికులు, వేలిముద్రలు సరిగా పడని వ్యక్తులు బయోమెట్రిక్ వెరిఫికేషన్ లో ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉంటుంది. సాంకేతిక సమస్యల కారణంగా ఒక అర్హుడికి సంక్షేమ సాయం నిలిచిపోతే బాధ్యత ఎవరిది అన్న ప్రశ్న ఉత్పన్నవుతుంది.సంక్షేమ పథకాలకు ఓటు హక్కు అర్హతగా మారితే చాలా మంది అర్హులు తొలిగిపోయే అవకాశం ఉంటుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.. ఇదే జరిగితే ప్రభుత్వంపై మరోసారి విమర్శలు వచ్చే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచిస్తేనే మంచిదని నిపుణులు.. సామాన్యులు అభిప్రాయపడుతున్నారు.

చీరాల పురపీఠంపై ఎగిరిన పసుపు జెండా



బాపట్ల : బాపట్ల జిల్లాలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన చీరాల మున్సిపాలిటీ ఎన్నికల తుది ఫలితాల్లో ఎన్డీయే కూటమి తిరుగులేని విజయాన్ని నమోదు చేసింది. ఓట్ల లెక్కింపులో తెలుగుదేశం పార్టీ చైర్‌పర్సన్ అభ్యర్థి సమీప ప్రత్యర్థిపై ఏకంగా 6,468 ఓట్ల భారీ మెజార్టీతో జయకేతనం ఎగురవేశారు.మున్సిపల్ చైర్‌పర్సన్ స్థానానికి ప్రత్యక్ష పద్ధతిలో నమోదైన ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా జరిగింది. టీడీపీ అభ్యర్థికి అత్యధికంగా 21,883 ఓట్లు పోలయ్యాయి. ప్రధాన ప్రత్యర్థిగా నిలిచిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 15,415 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి 11,025 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. వైసీపీ, కాంగ్రెస్ పార్టీలు ఓట్లను చీల్చుకున్నప్పటికీ.. కూటమి ఓటు బ్యాంకు అత్యంత పటిష్టంగా నిలబడి తిరుగులేని ఆధిక్యాన్ని తెచ్చిపెట్టింది. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు పట్టణ ప్రజలు ఆమోదముద్ర వేశారని ఈ భారీ మెజార్టీ స్పష్టం చేస్తోంది.కౌన్సిలర్ స్థానాల తుది ఫలితాల్లోనూ కూటమి సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించి మున్సిపల్ కౌన్సిల్‌ను క్లీన్ స్వీప్ చేసింది. మొత్తం వార్డుల్లో ఎన్డీయే కూటమి ఏకంగా 25 స్థానాలను కైవసం చేసుకుంది. ఇందులో తెలుగుదేశం పార్టీ ఒంటరిగానే 22 వార్డులను గెలుచుకోగా, మిత్రపక్షాలైన జనసేన 2, బీజేపీ 1 వార్డులో విజయకేతనం ఎగురవేశాయి. స్థానికంగా బలంగా పోటీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ 10 స్థానాలను దక్కించుకుని రెండో అతిపెద్ద శక్తిగా అవతరించింది. ఒక స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు.ఈ ఎన్నికల్లో అత్యంత విస్మయపరిచే పరిణామం ఏమిటంటే.. అధికారంలో ఉన్నప్పుడు చీరాలను శాసించిన వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ స్థానాల్లో కేవలం 8 వార్డులకే పరిమితమై మూడో స్థానానికి దిగజారడం. కాంగ్రెస్ కంటే తక్కువ వార్డులు గెలుచుకోవాల్సి రావడం ఆ పార్టీ కేడర్‌ను తీవ్ర నిరాశకు గురిచేసింది. స్థానిక ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య వ్యూహాత్మక సమన్వయంతో చీరాల మున్సిపాలిటీలో కూటమి తిరుగులేని విజయంతో పాటు పూర్తి స్థాయి కౌన్సిల్ మెజార్టీని సొంతం చేసుకుంది. మున్సిపల్ పీఠం దక్కడంతో పాటు అత్యధిక వార్డుల్లో పసుపు జెండా రెపరెపలాడటంతో కూటమి శ్రేణులు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుంటూ విజయోత్సవాన్ని జరుపుకున్నారు.

క్రీడా అకాడమీల నిర్వహణకు సరికొత్త డిజిటల్ ప్లాట్ఫామ్

హైదరాబాద్,క్రీడా అకాడమీల నిర్వహణకు సరికొత్త డిజిటల్ ప్లాట్ఫామ్ అందుబాటులోకి వచ్చింది. వెబ్ల్యాబ్స్ అభివృద్ధి చేసిన స్పోర్ట్-ఈ (రాజూనీతీబిఇ) ప్లాట్ఫామ్ను హైదరాబాద్ గచ్చిబౌలిలోని పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు, ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్, మాజీ క్రికెటర్ చాముండేశ్వరనాథ్ కలిసి ఆవిష్కరించారు.

ఫ్యూచర్ సిటీకి కొత్త జిల్లా హోదా ? జైపాల్‌రెడ్డి పేరుతో దక్షిణ తెలంగాణలో మరో జిల్లా?



హైదరాబాద్,అధికారంలో ఎవరుంటే వారికి అనుగుణంగా నిర్ణయాలుంటాయి.. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు భోళాశంకరుడిలా అందరికీ వరాలు ఇచ్చేశాడు. తన కొడుకు నియోజకవర్గమైన చిన్న పట్టణం సిరిసిల్లను ఏకంగా జిల్లా చేసేశాడు. నారాయణపేట లాంటి చిన్న ప్రాంతాలను కూడా అక్కడి వారు ఆందోళన చేస్తే పోనీలే అని జిల్లా ప్రకటించారు. ఇప్పుటికే చాలా చిన్న జిల్లాలతో తెలంగాణలో స్వరూపం మారిపోయింది. పాలన చేరువైందని అనుకున్నా మరీ చిన్న జిల్లాలతో అవసరమా ఇన్ని అనే చర్చ కూడా కొందరి నుంచి వచ్చింది.అయితే రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక కొన్ని జిల్లాలను తగ్గించి జిల్లాల పునర్విభజన చేస్తారని ప్రకటించారు. ఈ మేరకు ఈ తేనెతుట్టె లాంటి జిల్లాల పునర్విభజనను కదిపారు. కానీ ఆయా ప్రాంతాల నుంచి.. నాయకుల నుంచి వ్యతిరేకత రావడంతో ఆ ప్రక్రియను ఆపుకున్నారు. దివంగత కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి , తనకు బంధువు అయిన జైపాల్ రెడ్డి పేరుతో తాను కొత్తగా తలపెట్టిన 'ఫ్యూచర్ సిటీ'ని జిల్లా గా మార్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్టు సమాచారం.అంతర్జాతీయ ప్రమానాలతో రూపుదిద్దుకుంటున్న 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్ట్.. తెలంగాణ రాజకీయ.. పరిపాలనా వర్గాల్లో సరికొత్త చర్చకు తెరలేపాయి. ఒకవైపు వేగంగా విస్తరిస్తున్న పట్టణీకరణ.. మరోవైపు పెరుగుతున్న పాలనాపరమైన అవసరాలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ శివార్లలో మరో కొత్త జిల్లా ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నట్లు ప్రచారం జోరందుకుంది. ఎస్. జైపాల్‌రెడ్డి పేరును ఈ ప్రతిపాదిత జిల్లాకు ఖరారు చేయవచ్చన్న సంకేతాలు రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.హైదరాబాద్ దక్షిణ ప్రాంతంలో అత్యాధునిక మౌలిక వసతులు.. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్లు.. పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. కేవలం ఒక ప్రాజెక్ట్‌గా కాకుండా భవిష్యత్ ఆర్థిక ఇంజిన్‌గా మారుతున్న ఈ ప్రాంతానికి ప్రత్యేక పాలనా యంత్రాంగం అత్యవసరమని సీఎం రేవంత్ ఈ కొత్త జిల్లా ప్రతిపాదనను తెరపైకి తెచ్చినట్టు సమాచారం..ప్రస్తుతం ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, షాద్‌నగర్, హయత్‌నగర్ వంటి ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగం, పారిశ్రామిక కార్యకలాపాలు, రవాణా వ్యవస్థ అపూర్వమైన వృద్ధిని సాధిస్తున్నాయి. మరోవైపు కల్వకుర్తి, దేవరకొండ తదితర ప్రాంతాలు కూడా హైదరాబాద్ దక్షిణ వలయంతో ప్రత్యక్ష ఆర్థిక, రవాణా సంబంధాలను కలిగి ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఫ్యూచర్ సిటీని కేంద్ర బిందువుగా చేసుకుని ఒక ప్రత్యేక జిల్లాను ఏర్పాటు చేస్తే.. యావత్ ప్రాంత అభివృద్ధి ప్రణాళికలను ఒకే గొడుగు కింద సమన్వయం చేయడం సులభతరమవుతుందని భావిస్తున్నారు. ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, షాద్‌నగర్, కల్వకుర్తి, దేవరకొండ నియోజకవర్గాలతో పాటు హైదరాబాద్ తూర్పు శివారు ప్రాంతమైన హయత్‌నగర్‌ను కూడా ఈ జిల్లా పరిధిలోకి చేర్చే అంశంపై అంతర్గత చర్చలు జరుగుతున్నాయి. ఎస్. జైపాల్‌రెడ్డి స్వగ్రామమైన మాడ్గుల మండలం కూడా కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోనే ఉంది. ఆయన రాజకీయ, వ్యక్తిగత జీవితంతో విడదీయరాని బంధం ఉన్న ఈ ప్రాంతాన్ని కూడా కొత్త జిల్లాలో కలపాలనే ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది.కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. రాబోయే జనగణన నేపథ్యంలో జిల్లాల పరిపాలనా సరిహద్దులను 2027 మార్చి 31 వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చకూడదు. ఈ నిబంధన కారణంగా ప్రస్తుతానికి కొత్త జిల్లాల ఏర్పాటుకు బ్రేక్ పడింది. గడువు ముగిసిన తర్వాతే ఈ కొత్త జిల్లా ప్రతిపాదనలపై అధికారిక ముద్ర పడే అవకాశం ఉంది.తెలంగాణ ఏర్పడ్డప్పుడు కేవలం 10 జిల్లాలు ఉండేవి. కేసీఆర్ వాటిని 33 జిల్లాలకు చేర్చారు. ఇప్పుడు ఫ్యూచర్ సిటీ కేంద్రం మరో జిల్లా తెరపైకి వస్తే రాష్ట్రాల జిల్లాల స్వరూపం మరోసారి సమూలంగా మారవచ్చు. ప్రస్తుతం అసంబద్ధంగా ఉన్న జిల్లాలను అటూ ఇటూ మార్చే అవకాశాలున్నాయి.. దీంతో భవిష్యత్తులో ఏం జరుగుతుందన్నది ఉత్కంఠ రేపుతోంది.

ఔషధాల దిగుమతిపై కొత్త ఆంక్షలు



హైదరాబాద్,విదేశాల నుంచి భారత్‌కు దిగుమతి చేసుకునే చాలా రకాల ఔషధాలకు కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధన తీసుకొచ్చింది. దేశంలోకి దిగుమతి అయ్యే సమయానికి ఆయా ఔషధాల వినియోగ గడువు కనీసం 12 నెలలు మిగిలి ఉండాలని స్పష్టం చేసింది. అక్టోబర్ 16న నోటిఫై చేసిన ఈ నిబంధన అక్టోబర్ 28 నుంచి అమల్లోకి వచ్చింది.గతంలో ఔషధాల మొత్తం గడువులో 60 శాతానికి పైగా మిగిలి ఉండాలనే నిబంధన ఉండేది. తాజాగా సాధారణ మందులకు ఏడాది గడువు తప్పనిసరి చేశారు. అయితే జీవ సంబంధ ఔషధాలు, రేడియో ఔషధాలకు వాటి మొత్తం గడువులో కనీసం 60 శాతం మిగిలి ఉంటే సరిపోతుంది. గడువు ముగిసిన మందులు మార్కెట్లోకి రాకుండా అడ్డుకోవడం, నిల్వల నిర్వహణను మెరుగుపరచడం, రవాణా సమయంలో మందులు వృథా కాకుండా చూడటమే ఈ నిర్ణయం ప్రధాన ఉద్దేశం. అయితే ఈ నిబంధన వల్ల మందుల ధరలు పెరిగే అవకాశం ఉందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.ముఖ్యంగా తక్కువ పరిమాణంలో దిగుమతి చేసుకునే ప్రత్యేక ఔషధాలు, అరుదైన వ్యాధులకు వాడే మందుల విషయంలో సరఫరాదారులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది.ఏడాది గడువు ఉన్న మందులనే సేకరించాల్సి రావడంతో దిగుమతిదారులు ముందస్తుగా ఎక్కువ నిల్వలు ఉంచుకోవడం, సరఫరా సమయాలను మార్చుకోవడం వంటి చర్యలు చేపట్టాల్సి రావచ్చు. దీనివల్ల కొనుగోలు, నిల్వ, రవాణా ఖర్చులు పెరిగే ప్రమాదం ఉంది. ఆ భారం ఆసుపత్రులు, పంపిణీదారుల మీదుగా చివరకు రోగులపైనా పడే ప్రమాదం ఉంది.అయితే పోటీ, ధరల నియంత్రణ, ప్రత్యామ్నాయ మందుల లభ్యత ఆధారంగా వినియోగదారులపై ప్రభావం మారుతుంది. మందుల గడువు ఎక్కువగా ఉండటం వల్ల అవి మరింత నాణ్యమైనవని, సమర్థంగా పనిచేస్తాయని అర్థం కాదు. తయారీ ప్రమాణాలు, నిల్వ పరిస్థితులు, నాణ్యతా పరీక్షలే మందుల భద్రతను నిర్ణయిస్తాయి.మొత్తంగా మందుల వృథాను తగ్గించడంతోపాటు అత్యవసర ఔషధాలు అందుబాటులో ఉండేలా చూడటం, సామాన్యులకు అందుబాటు ధరల్లో చికిత్స లభించేలా చేయడం మధ్య కేంద్ర ప్రభుత్వం సమతుల్యత పాటించాల్సిన అవసరం ఉంది.

సోషల్ మీడియా స్వేచ్ఛకు కొత్త సవాల్..



హైదరాబాద్,చేతిలోకి స్మార్ట్ ఫోన్ వచ్చాక అద్భుతాలు జరుగుతున్నాయి. అన్నీ ఫోన్లో జరిగిపోతున్నాయి. పనుల నుంచి వివిధ అంశాలపై స్పందనలు.. ఆఖరుకు వైరల్ చేసే అంశాలన్నీ ఫోన్లోనే చకచకా సాగుతున్నాయి. ఇప్పుడు ఫోన్ నే ప్రపంచం.. అది లేనేదే మనిషికి ఏ పని జరగదు. అంతలా మనిషి జీవితంలో ఫోన్ ఒక భాగమైంది. అయితే ఫోన్ తో సోషల్ మీడియాలో విశృంఖలత్వం కూడా ఎక్కువైపోయింది. అది వివిధ దేశాల్లో జెన్ జీ ఆందోళనలకు, విధ్వంసాలకు కారణమవుతోంది. మన దేశాలోనూ కాక్రోచ్ ల ఉద్యమాలు చూశాం. అందుకే ఇప్పుడు సోషల్ మీడియా అంటే ఒ పెను బాంబ్ అని చెప్పొచ్చు. సద్వినియోగం చేస్తే అందరికీ ఉపయోగం.. దుర్వినియోగం చేస్తే దానంత డేంజర్ మరొకటి ఉండదు.ఒక వ్యక్తి సోషల్ మీడియాలో తప్పుడు వీడియో పోస్ట్ చేశాడనుకోండి. అది క్షణాల్లో లక్షల మందికి చేరింది. ఆ వీడియో ను ఎవరు సృష్టించారు? ఎవరు అప్‌లోడ్ చేశారు? అన్నది ఒక ఎత్తయితే.. దాన్ని కోట్లాది మందికి చేరేలా చేసిన సోషల్ మీడియా సంస్థల బాధ్యత ఎంత? అన్నది ఇప్పుడు కీలక ప్రశ్నగా మారుతోంది. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్న ప్రతిపాదన డిజిటల్ ప్రపంచంలో కొత్త చర్చకు తెరలేపింది.ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఎక్స్ వంటి సోషల్ మీడియా సంస్థలకు ఇప్పటివరకు ఉన్న చట్టపరమైన రక్షణను తొలగించే అంశాన్ని కేంద్రంలోని ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ పరిశీలిస్తున్నట్లు వార్తలు వెలువడ్డాయి. అయితే ఇది ఇంకా పరిశీలన దశలోనే ఉంది. తుది నిర్ణయం తీసుకోలేదు. ఈ ప్రతిపాదన కార్యరూపం దాలిస్తే మాత్రం సోషల్ మీడియా సంస్థల పనితీరుతో పాటు వినియోగదారుల ఆన్‌లైన్ స్వేచ్ఛపైనా ప్రభావం పడే అవకాశం ఉంది.అయితే ఇక్కడే ట్విస్ట్ ఉంది. కంటెంట్ ను సృష్టించేది సామాన్య యూజర్లు.. దాన్ని వైరల్ చేసేది ప్లాట్ ఫామ్స్.. దాని ద్వారా ఆదాయం పొందేది కూడా ఆయా సోషల్ మీడియా సంస్థలే. ఒక వీడియోకు ఎక్కువ వ్యూస్ వస్తే.. దానికి మరింత ప్రాధాన్యత ఇచ్చి లక్షలాది మందికి చేరుస్తున్నాయి. అలా అల్గారిథమ్ ను మార్చేసి కంటెంట్ ను వైరల్ చేసి అంతిమంగా పెద్ద ఉద్యమంగా.. హాట్ టాపిక్ గా.. ఆందోళనకు దారితీసేలా చేసి దేశాల్లో శాంతి భద్రతల సమస్యలకు సంస్థలు కారణమవుతున్నాయన్న చర్చ సాగుతోంది.ప్రస్తుతం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం-2000లోని సెక్షన్ 79 ప్రకారం సోషల్ మీడియా సంస్థలకు 'సేఫ్ హార్బర్' రక్షణ ఉంది. అంటే యూజర్లు అప్‌లోడ్ చేసే ప్రతి కంటెంట్‌కు ప్లాట్‌ఫామ్‌లను ఆటోమేటిక్‌గా బాధ్యులుగా చేయలేరు. అయితే ఈ రక్షణకు కొన్ని నిబంధనలు ఉన్నాయి. చట్టబద్ధమైన ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరించడం.. నిర్దేశించిన జాగ్రత్తలు పాటించడం వంటి బాధ్యతలను సంస్థలు నెరవేర్చాలి. ప్రభుత్వం పరిశీలిస్తున్న ప్రతిపాదనలో ఈ రక్షణ పరిధిని మార్చే అంశం కీలకంగా మారింది. ముఖ్యంగా ఆల్గారిథమ్‌ల ద్వారా కంటెంట్‌ను విస్తృతంగా ప్రచారం చేసిన సందర్భాల్లో ప్లాట్‌ఫామ్‌లను బాధ్యులుగా చేసేలా కేంద్రం తాజాగా సవరణలు చేయడానికి రెడీ అయ్యింది.తప్పుడు సమాచారం.. డీప్ ఫేక్ లు, వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించేలా ఆందోళనకు పురిగొల్పే కంటెంట్ ను ఖచ్చితంగా ఆయా సంస్థలు నిరోదించాలి. లేదంటే దేశం అల్లోకల్లోలం అవుతుంది. ఈ విషయంలో సోషల్ మీడియా సంస్థలకు బాధ్యత ఉండాలి. సోషల్ మీడియాకు జవాబుదారీతనం అవసరమే.. అదే సమయంలో ప్రజల గొంతుకు రక్షణ ఉండాలి.. సోషల్ మీడియాలో ప్రజల వాయిస్ వినిపించేలా చేయాలి. అప్పుడే ఇది సమన్వయంతో సాగుతుంది. ఈ విషయంలో కేంద్రం నిబంధనలు ఎలా ఉంటాయన్నది ఆసక్తి రేపుతోంది.

దీపావళి వేళ దక్షిణ మధ్య రైల్వే అలర్ట్..



హైదరాబాద్, దీపావళి పండుగ నేపథ్యంలో రైలు ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే కీలక హెచ్చరిక జారీ చేసింది. రైళ్లలో, రైల్వే స్టేషన్లలో బాణసంచా, పేలుడు పదార్థాలు, మండే స్వభావం కలిగిన వస్తువులను తీసుకెళ్లవద్దని స్పష్టం చేసింది. ప్రయాణికుల భద్రత, రైల్వే ఆస్తుల పరిరక్షణ దృష్ట్యా భద్రతా చర్యలను ముమ్మరం చేసినట్లు వెల్లడించింది.దీపావళి సందర్భంగా రైళ్లలో ప్రయాణికుల రద్దీ పెరిగే అవకాశం ఉండటంతో రైల్వే అధికారులు అప్రమత్తమయ్యారు. స్టేషన్లు, రైళ్లలో నిరంతరం తనిఖీలు నిర్వహించడంతో పాటు నిఘా చర్యలను పెంచారు. బాణసంచా, మండే స్వభావం కలిగిన ద్రవ పదార్థాలు, పేలుడు పదార్థాలు లేదా ఇతర ప్రమాదకర వస్తువులను రైల్వే ప్రాంగణాల్లోకి తీసుకురావడం ప్రమాదకరమని రైల్వే అధికారులు హెచ్చరించారు.

రూ.1,000 జరిమానా.. మూడేళ్ల జైలు శిక్ష

నిషేధిత వస్తువులను రైళ్లలో రవాణా చేయడం రైల్వే చట్టం-1989లోని సెక్షన్ 164 ప్రకారం శిక్షార్హమైన నేరమని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఈ నిబంధన ఉల్లంఘించిన వారికి గరిష్ఠంగా రూ.1,000 జరిమానా లేదా మూడేళ్ల వరకు జైలు శిక్ష లేదా ఈ రెండూ విధించే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ప్రయాణికులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించింది.రైళ్లలో లేదా రైల్వే స్టేషన్లలో అనుమానాస్పదంగా ఉన్న పేలుడు పదార్థాలు, మండే స్వభావం కలిగిన వస్తువులు కనిపిస్తే వెంటనే సమీపంలోని రైల్వే అధికారులకు సమాచారం అందించాలని దక్షిణ మధ్య రైల్వే కోరింది. రైల్వే సెక్యూరిటీ హెల్ప్‌లైన్ నంబర్ 139కు ఫోన్ చేయడంతో పాటు రైల్ మదద్ పోర్టల్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపింది.పండుగ సమయంలో ప్రయాణాలు సురక్షితంగా, సజావుగా సాగేందుకు రైల్వే సిబ్బందికి సహకరించాలని ప్రయాణికులకు విజ్ఞప్తి చేసింది. ప్రతి ఒక్కరూ భద్రతా నిబంధనలు పాటించి సురక్షితమైన దీపావళిని జరుపుకోవాలని దక్షిణ మధ్య రైల్వే ఆకాంక్షించింది.

Edited, Printed, Published & owned by KOTAGIRI CHANDRA SHEKAR, Published From, H.NO.5-7-163 PRAKASHAM BAZAR, NALGONDA TOWN, TELANGANA- 508 001, Printed at KOTAGIRI GRAPHICS & KOTAGIRI OFFSET PRINTER, H.NO.5-7-163 PRAKASHAM BAZAR, NALGONDA TOWN, TELANGANA- 508 001. Editor: KOTAGIRI CHANDRA SHEKAR, RNINo. TELTEL/2022/86880, Cell:9440164140